జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జిలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

రంగారెడ్డి సోమవారం 15 డిసెంబర్ 2025 సంపుటి : 15 సంచిక : 281 వెల: రూ.5 పేజీలు: 08 RNI NO.APTEL/2010/36516
విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి
Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

### హాస్టల్ విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం చూపితే
# కఠిన చర్యలు

రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత
సత్యసాయి జిల్లా ఓడీ చెరువు మండల కేంద్రంలో జరిగిన రోడ్డు ప్రమాదంపై ఆరాలి గాయపడిన ఇద్దరు ఎస్సీ హాస్టల్ విద్యార్థులకు మెరుగైన వైద్యమందించండి
జిల్లా కలెక్టర్, ఎస్పీకి ఫోన్ లో మంత్రి ఆదేశం
హాస్టల్ ఉండాల్సిన విద్యార్థులు రోడ్డుపై ఎందుకు వచ్చారు...?
బాధ్యులపై చర్యలు తీసుకోండి : మంత్రి సవిత



**అమరావతి**

సత్యసాయి జిల్లా ఓడీ చెరువు మండల కేంద్రంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఇద్దరు ఎస్సీ హాస్టల్ విద్యార్థులకు మెరుగైన వైద్యమందించాలని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత ఆదేశించారు. జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, ఎస్పీ సతీష్ కుమార్ తో మంత్రి ఫోన్ మాట్లాడుతూ, హాస్టల్ లో ఉండాల్సిన విద్యార్థులు రోడ్డుకు పైగా రావడానికి కారణాలు తెలుసుకుని బాధ్యులపై చర్యలు - మిగతా3లో



## బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబీన్

- బీజేపీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా నితిన్ నబీన్ నియామకం
- నియామకాన్ని ఖరారు చేసిన బీజేపీ పార్లమెంటరీ బోర్డు
- ప్రస్తుతం బీహార్ ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న నితిన్
- వెంటనే నియామకం అమల్లోకి వస్తుందని స్పష్టం చేసిన పార్టీ
- జేపీ నడ్డా పదవీకాలం ముగియడంతో పార్టీలో మార్పులు
- ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన అనుభవజ్ఞుడైన నేత

### డిసెంబర్ 25న అమరావతిలో
# బహిరంగ సభ



- మదనపల్లెలో వాజ్ పేయి విగ్రహాన్ని ఆవిష్కరించిన ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామి
- అన్నమయ్య జిల్లా మదనపల్లెలో వాజ్‌పేయి విగ్రహావిష్కరణ
- కార్యక్రమంలో పాల్గొన్న ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామి
- వాజ్‌పేయి ఆశయాలను ప్రధాని మోదీ ముందుకు తీసుకెళుతున్నారని వ్యాఖ్య

**తిరుపతి**

ఆంధ్రప్రదేశ్‌లోని అన్నమయ్య జిల్లా మదనపల్లెలో భారతరత్న, మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి విగ్రహాన్ని ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి ఆదివారం ఆవిష్కరించారు. బీజేపీ చేపట్టిన 'అటల్-మోదీ సుపరిపాలన యాత్ర'లో భాగంగా ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు.

మాజీ భారత ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి ఆదర్శాలను ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి కొనియాడారు. పదవుల కంటే ప్రజల సేవే ముఖ్యమని వాజ్‌పేయి జీవితం నేర్పిందని, - మిగతా3లో

## కేంద్రం,ఈసీపై రాహుల్ గాంధీ ఆగ్రహం


- 'ఈసీ బీజేపీ కుమ్మక్కయ్యి వ్యవస్థల్ని నిర్వీర్యం చేస్తున్నారు
- ఓట్ చోరీపై దేశ వ్యాప్తంగా 5.5కోట్ల మందికి పైగా సంతకాలు సేకరించాం
- ఓట్‌చోరీపై అందరూ ఏకమవ్వాలి
- ఓటర్ల జాబితాలో బోగస్ ఓట్లు జోడించారు




## ఓట్ చోరీ ద్రోహులను గద్దె దింపాలి

- ఓట్ చోరీకి పాల్పడేవారు ద్రోహులు
- ఓటింగ్ హక్కులను, రాజ్యాంగాన్ని కాపాడుకోవాలంటే అలాంటి వారిని అధికారం నుంచి తొలగించాల్సిన అవసరం ఎంతైనా ఉంది
- కాంగ్రెస్ పార్టీ ఒక్కటే దేశాన్ని కాపాడగలదు
- సమష్టిగా కాంగ్రెస్ సిద్ధాంతాన్ని బలపరచాల్సిన బాధ్యత దేశ ప్రజలందరిపైనా ఉంది
- కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే





## ఆస్ట్రేలియాలో ఉగ్రదాడి..

- షూటర్‌ను ఒంటిచేత్తో ఎదుర్కొన్న సామాన్యుడు...
- ఆస్ట్రేలియా బాండీ బీచ్‌లో ఉగ్రవాదుల కాల్పుల కలకలం
- 10 మంది మృతి, 29 మందికి తీవ్ర గాయాలు
- తుపాకీతో కాల్పులు జరుపుతున్న షూటర్‌ను అడ్డుకున్న సామాన్య పౌరుడు
- యూదుల పండుగను లక్ష్యంగా చేసుకుని దాడి జరిగిందని ప్రకటన



### రైతులకు అన్యాయం
## జరిగితే ఊరుకోం

24 గంటల్లో రైతుల ఖాతాల్లో ధాన్యం డబ్బు జమ
మంత్రి కొలుసు పార్థసారథి

**మచిలీపట్నం**

రైతులకు అన్యాయం జరగకుండా ప్రతి ధాన్యపు గింజ ప్రభుత్వమే కొనుగోలు చేసి ఎక్కడ లేని విధంగా 24 గంటల్లో పైకం చెల్లిస్తుందని రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు కొలుసు పార్థసారథి పేర్కొన్నారు. ఆదివారం మంత్రి రాష్ట్ర గౌడ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి జన్మదిన వేడుకలలో భాగంగా తొట్ల వల్లూరులో ప్రభుత్వ వైద్యులు ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని, రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ తాను రైతు బిడ్డ అని, రైతుల కష్టాలు తెలుసని, రైతులకు మేలు చేయాలని ఉద్దేశంతోనే తాను శనివారం కఠినంగా వ్యవహరించి ప్రభుత్వ నిబంధనల ప్రకారం ధాన్యం డబ్బులు రైతులకు చెల్లించే ఏర్పాటు చేశామన్నారు. శనివారం జరిగిన సంఘటనను వివరిస్తూ మంత్రివర్యులు కొంతమంది రైతులు రైస్ మిల్లర్ల నుండి తడిసిన ధాన్యం - మిగతా3లో

# టిడ్కో ఇళ్లకు తుది మెరుగులు

హర్షం వ్యక్తం చేస్తున్న లబ్ధిదారులు
టిడ్కో ఇళ్లు పూర్తిచేసేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు
జూన్ నాటికి లబ్ధిదారులకు ఇళ్లు అందజేసేలా అడుగులు
ప్రభుత్వ చర్యలతో సొంతింటి కల నెరవేరుతుందని హర్షం వ్యక్తం చేస్తున్న లబ్ధిదారులు



**అమరావతి**

పేదల సొంతింటి కల సాకారం చేసేలా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. టీడీపీ హయాంలో ప్రారంభించిన టిడ్కో ఇళ్లను పూర్తిచేసి లబ్ధిదారులకు అందజేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ఇప్పటికే ఇళ్లలో మౌలిక సదుపాయాల కల్పనకు అంచనాలు రూపొందించింది. కృష్ణా జిల్లాలో టిడ్కో ఇళ్ల నిర్మాణ పనులపై లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రూ.1000 కోట్ల వ్యయంతో నిర్మాణం: కృష్ణా జిల్లాలో రూ.1000 కోట్ల వ్యయంతో టీడీపీ ప్రభుత్వం టిడ్కో ఇళ్ల నిర్మాణం ప్రారంభించింది. మచిలీపట్నంలో 2,304, గుడివాడలో 8,912, ఉయ్యూరులో 2,496 ఇళ్ల నిర్మాణం చేపట్టారు. మచిలీపట్నం, గుడివాడ, ఉయ్యూరు ప్రాంతాల్లో సుమారు 70 శాతం నిర్మాణాలు పూర్తయ్యాయి. వైఎస్సార్సీపీ హయాంలో టిడ్కో - మిగతా3లో



## ఢిల్లీని పెళ్లిపిల్లను చేస్తాం

- పాకిస్థాన్ ఉగ్రవాది నోటి దురుసు!
- లష్కరే వ్యవస్థాపకుడు హాఫీజ్ సయీద్‌కు అబ్దుల్ రవూఫ్ అత్యంత సన్నిహితుడు
- జమ్ముకశ్మీర్‌లో పోరాటం ముగియలేదు
- వివాదం మరింత తీవ్రమవుతుంది

# టిడ్కో ఇళ్లకు తుది మెరుగులు

-మొదటిపేజీ తరువాయి

ఇళ్ల నిర్మాణం అటకెక్కటంతో లబ్ధిదారుల ఆశలు ఆవిరయ్యాయి. పూర్తయిన ఇళ్లను లబ్ధిదారులకు అందించకపోగా కొన్ని నిర్మాణాలను పునాదుల్లోనే నిలిపివేశారు.

%గత ప్రభుత్వంలో తీవ్ర ఇబ్బందులు: గుడివాడలో 8,912 ప్లాట్లకు గాను 7,198 మందికి ఇళ్లు కేటాయించారు. వివిధ కారణాలతో 1,0774 ప్లాట్లు పెండింగ్‌లో పెట్టారు. ఉయ్యూరులో 2,496 ప్లాట్లు నిర్మాణ దశలోనే ఉన్నాయి. ఇళ్ల కోసం లబ్ధిదారులు అప్పులు చేసి మరీ డిపాజిట్లు చెల్లించినా ఫలితం లేకపోవటంతో గత ప్రభుత్వంలో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. టిడ్కో ఇళ్లను పూర్తి చేసేందుకు చర్యలు: కూటమి ప్రభుత్వం టిడ్కో ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టింది. వచ్చే ఏడాది 2026 జూన్ నాటికల్లా టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు అందజేస్తామని ప్రభుత్వం ప్రకటించిన తర్వాత లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే జిల్లాలో ఏ ఏ ప్రాంతాల్లో ఏ స్థితిలో ఇళ్లు ఉన్నాయి? వాటి పూర్తికి ఎంత బడ్జెట్ అవసరం తదితర అంశాలతో పూర్తి నివేదికను అధికారులు సిద్ధం చేశారు. హర్షం వ్యక్తం చేస్తున్న లబ్ధిదారులు: గుత్తేదారు సంస్థ సిబ్బంది టిడ్కో నివాసాల్లో జంగిల్ క్లియరెన్స్ చేయడంతో పాటు ఇంటి లోపల పెయింటింగ్ పనులను ప్రారంభించారు. విద్యుత్ పనులను ఇప్పటికే పూర్తి చేశారు. మిగిలిన డ్రైనేజీ, మంచినీటి వసతి, రోడ్డు వసతుల కల్పనపై గుత్తేదారు సంస్థ దృష్టి పెట్టింది. టిడ్కో నివాసాల్లో పనులు జరుగుతుండంతో లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. "గత టీడీపీ హయాంలో ప్రారంభించిన టిడ్కో ఇళ్లను తర్వాత



అధికారంలోకి వచ్చిన వైఎస్సార్సీపీ పూర్తిచేయకుండ మమ్మల్ని మభ్యపెట్టింది. కానీ ఇప్పుడు అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం పేదలకు అందజేసేలా అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటుంది. ఇప్పటికే ఇళ్లలో మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించిన పనులు శరవేగంగా సాగుతున్నాయి. టిడ్కో ఇళ్ల నిర్మాణ పనులను పూర్తి చేస్తున్నందుకు ప్రభుత్వానికి మా అందరి తరపున కృతజ్ఞతలను తెలియజేస్తున్నాం"-లబ్ధిదారులు

# అమరావతికి అడ్డంకులు క్లియరైనట్టేనా

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతిని నోటిఫై చేయడానికి కేంద్రం అభ్యంతరం వ్యక్తం చేస్తుందనే ప్రచారం జోరుగా సాగుతోంది. దీనికి సంబంధించిన బిల్లును తిరిగి పంపించిందని కూడా వార్తలు వస్తున్నాయి. న్యాయపరమైన చిక్కులు, నిధులు సమస్యల కారణంగానే కేంద్రం ఈ నిర్ణయం తీసుకుందని అంటున్నారు. అయితే దీనిపై రాష్ట్ర ప్రభుత్వం నుంచి మాత్రం ఎలాంటి స్పందన లేదు. ఇంకా పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్నాయని ఎప్పుడైనా బిల్లు ఆమోదం పొందవచ్చని అంటున్నారు. మొత్తానికి ఈ వార్త ఇప్పుడు రాజకీయంగా చర్చనీయాంశమైంది. అమరావతిని ఆంధ్రప్రదేశ్‌గా నోటిఫై చేయించుకుంటే భవిష్యత్‌లో మార్పులు చేర్పులకు అవకాశం ఉండని కూటమి ప్రభుత్వం భావిస్తోంది. రాష్ట్ర విడిపోయిన తర్వాత కమిషన్ వేసి అమరావతిని రాజధానిగా ఎంపిక చేసింది నాటి టీడీపీ ప్రభుత్వం. అయితే జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత అమరావతిని రాజధానిగా పెట్టేందుకు అంగీకరించలేదు. దీంతో మూడు రాజధానులు అంటూ సరికొత్త పల్లవి అందుకున్నారు. వివిధ కారణాలతో మూడు రాజధానుల వ్యవహారం కూడా ముందుకు సాగలేదు. తర్వాత జరిగిన ఎన్నికల్లో మూడు రాజధానుల వాదనను ప్రజలు తిరస్కరించారు. 2024లో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం అమరావతి మాత్రమే ఆంధ్రప్రదేశ్ రాజధాని అని స్పష్టం చేసింది. అక్కడ అభివృద్ధి పనుల కోసం వివిధ ఆర్థిక సంస్థలతో ఒప్పందాలు చేసుకుంది. కేంద్రం కూడా దీనికి ఓకే చెప్పింది. అయితే కూటమి ప్రభుత్వం ఎన్ని ప్రయత్నాలు చేసినా తర్వాత వచ్చిన ప్రభుత్వాలు మళ్లీ మార్చకుండా ఉంటాయా అనే అనుమానం ఉంది. దీంతో భవిష్యత్‌లో ఇలాంటి గందరగోళానికి ఆస్కారం లేకుండా ఉండేందుకు కేంద్రమే ఏపీ రాజధానిగా అమరావతిని నోటిఫై చేసేలా ప్రయత్నాలు చేస్తోంది. అమరావతిని ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధానిగా నోటిఫై చేయాలని కేంద్రానికి కూటమి ప్రభుత్వం బిల్ పంపించింది. 2014 నుంచి గుర్తించాలని పేర్కొంది. ఇలా చేస్తే చట్టపరమైన సమస్యలు వస్తాయని కేంద్రం భావిస్తుందని అంటున్నారు. 2024 నుంచి గుర్తిస్తే అప్పటి వరకు చేసిన ఖర్చులపై కూడా న్యాయపరమైన చిక్కులు ఎదురయ్యే అవకాశం ఉందని అంటున్నారు. అందుకే ఇప్పటికే పంపిన బిల్లును తిరిగి వెనక్కి పంపించారని అంటున్నారు. ప్రత్యామ్నాయాలతో బిల్లు పంపించాలని సూచించినట్టు చెబుతున్నారు. తిరిగి వచ్చిన బిల్లుపై చంద్రబాబు సర్కారు న్యాయనిపుణులతో చర్చిస్తోందని



అంటున్నారు. దీనికి పరిష్కార మార్గాలను కనుక్కునే పనిలో ఉన్నారని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. పార్లమెంట్ శీతాకాల సమావేశాలు పూర్తి అయ్యే లోపుపంపిస్తే కేంద్రం అంగీకరించి సభలో ప్రవేశ పెట్టే ఛాన్స్ ఉందని అంటున్నారు. లేకుంటే మళ్లీ బడ్జెట్ సమావేశాల వరకు ఎదురు చూడాల్సి వస్తుందని చెబుతున్నారు. ఈ వ్యవహారంపై అటు కేంద్రం నుంచి కానీ, రాష్ట్ర ప్రభుత్వం నుంచి కానీ ఎలాంటి ప్రకటనలు చేయలేదు. టీడీపీ వర్గాలు కూడా సైలెంట్‌గా ఉన్నాయి. కేంద్రానికి బిల్లు పంపిన సంగతిని మాత్రం ఇప్పటికే ప్రకటించారు. పీ క్యాబినెట్ మే 19, 2025న అమరావతిని రాజధానిగా గుర్తించే రెజల్యూషన్ ఆమోదించి, కేంద్రానికి పంపింది. ఈ రెజల్యూషన్‌లో 2014-2024 వరకు హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా ఉన్న విషయాన్ని పేర్కొంటూ, 2024 తర్వాత అమరావతిని ఏకైక క్యాపిటల్‌గా చట్ట చేయానలని కోరుతున్నారు. కేంద్ర న్యాయమంత్రిత్వ శాఖ ఈ ప్రతిపాదనకు ఆమోదం తెలిపినట్లుగా తెలుస్తోంది. కేంద్రం 2014 చట్టం సెక్షన్ 5(2)ను సవరించే బిల్లును ప్రవేశపెట్టాలని నిర్ణయించింది. ఈ బిల్లు అమరావతిని రాజధానిగా చట్టబద్ధంగా గుర్తిస్తూ, భవిష్యత్ ప్రభుత్వాలు రాజధాని మార్చకుండా రక్షణ ఇస్తుంది. అయితే, రెట్రోస్పెక్టివ్‌గా 2014 నుంచే అమరావతిని గుర్తించాలా లేక 2024 నుంచా అనే టెక్నికల్ ఇష్యూస్ వల్ల ఆలస్యమవుతోంది. యూనియన్ లా మినిస్ట్రీ డ్రాఫ్ట్ బిల్లుపై కొన్ని ప్రశ్నలు లేవ ని, సరైన లీగల్ జస్టిఫికేషన్‌తో మళ్లీ సమర్పించమని చెప్పింది. నవంబర్ 22, 2025న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హోం మంత్రి అమిత్ షాతో చర్చించారు. డ్రాఫ్ట్ బిల్లు యూనియన్ లా డిపార్ట్‌మెంట్ పరిశీలనలో ఉంది. ఈ బిల్లు యూనియన్ క్యాబినెట్ ముందుకు రానుందని, తదుపరి పార్లమెంట్ సెషన్‌లో ప్రవేశపెట్టే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. కేంద్ర మంత్రి వర్గంలో బిల్లు చర్చించిన తర్వాత పూర్తి స్పష్టత వస్తుందని అధికారుల అంచనా.

# ఆ రెండు జైళ్లు వీఐపీలు

**నెల్లూరు :** ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయ పరిణామాలు వేగంగా మారుతున్న నేపథ్యంలో, రాష్ట్రం లోని రెండు ప్రధాన కారాగారాలు?విజయవాడ జిల్లా జైలు ,నెల్లూరు సెంట్రల్ జైలు?అనూహ్యంగా ఎక్కువ దృష్టిని ఆకర్షిస్తున్నాయి. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వివిధ చట్టవిరుద్ధ చర్యలకు సంబంధించిన కేసులు పెరగడం, వాటిలో రాజకీయ నాయకులు, ప్రభావశీల వ్యక్తులు రిమాండ్‌కు వెళ్లడం వల్ల ఈ జైళ్లు వార్తల్లో నిలుస్తున్నాయి. ఒకప్పటి వరకు సాధారణ నేరస్తులే ఎక్కువగా ఉండే ఈ జైళ్లలో ఇప్పుడు వీఐపీలు, రాజకీయ నాయకుల రాకపోకలు పెరగడంతో వాతావరణం పూర్తిగా మారిపోయింది. ఇటీవలి కాలంలో నెల్లూరు జైలులో మళ్లీ హల్‌చల్ మొదలైంది. మాచర్లకు చెందిన మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సోదరుడు సహా పలువురు రిమాండ్ ఖైదీలుగా అక్కడికి చేరుకోవడం చర్చనీయాంశమైంది. అంతకు ముందు నెల్లూరు సెంట్రల్ జైలు పెద్ద కేసుల కోసం ఎక్కువగా వినియోగించబడేది కాదు. విశాఖపట్నం రాజమండ్రి , కడప జైళ్లలోనే ముఖ్య నిందితులను ఉంచేవారు. కానీ తాజాగా నెల్లూరు, విజయవాడ జైళ్లపైనే అధిక భారం పడుతోంది. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా దుమారం రేపిన కేసులు?తిరుమల లడ్డూ కల్తీ, ములకలచెరువు నకిలీ మద్యం, లిక్కర్ స్కాం, నెల్లూరులో మహిళా డాన్‌లపై నమోదు చేసిన కేసులు?అన్నీ ఏదో ఒక విధంగా ఈ రెండు జైళ్లకే చేరుతున్నాయి. ప్రధాన మీడియాతోపాటు సోషల్ మీడియాలో కూడా ఈ కేసులు రోజూ హాట్ టాపిక్ కావడంతో జైళ్ల చుట్టూ రద్దీ పెరుగుతోంది. ప్రతిరోజూ నిందితుల రాకపోకలు, విచారణలకు పంపడాలు, కొత్త ఆరోపణలతో రిమాండ్‌కు వచ్చే వారు? ఇలా జైల్లో జరిగిన ప్రతి చిన్న కదలిక కూడా వార్తగా మారుతోంది. నెల్లూరు సెంట్రల్ జైలులో ఇప్పుడు ప్రధాన కేసులకు సంబంధించిన వ్యక్తులే ఎక్కువ. తిరుమల లడ్డూ కేసులో అరెస్టయిన పది మంది అక్కడే రిమాండ్‌లో ఉన్నారు. మహిళా డాన్‌గా గుర్తింపు పొందిన అరుణ, సీపీఎం హత్య కేసులో నిందితురాలు కామాక్షి కూడా అక్కడే ఉన్నారు. వైఎస్సార్‌సీపీకి చెందిన మాజీ



మంత్రి జోగి రమేష్ , పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, కాకాణి గోవర్ధన్ రెడ్డి వంటి వ్యక్తుల రిమాండ్ కూడా ఇదే జైల్లో కొనసాగింది. ఇక విజయవాడ జిల్లా జైలూ వీఐపీలతో నిండిపోయిన పరిస్థితిలో ఉంది. మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కరరెడ్డి), లిక్కర్ స్కాం ప్రధాన నిందితుడు కేసిరెడ్డి రాజశేఖరరెడ్డి , ఎస్వీవై డిస్టిలరీస్‌కు చెందిన సజ్జల శ్రీధర్ రెడ్డి , సీనియర్ ఐపీఎస్ అధికారి సంజయ్ వంటి వారు అక్కడే ఉన్నారు. గతంలో చిన్న నేరస్తులు ఎక్కువగా ఉండే ఈ జైలు, ఇప్పుడు భారీ సెక్యూరిటీ అవసరమయ్యే వీఐపీలతో నిండి సిబ్బందికి సవాలుగా మారింది. ఈ పరిస్థితులు చూస్తుంటే, ఏపీలో రాజకీయాలు, పోలీసు కేసులు, జైలు వాతావరణం అన్నీ ఒకదానితో ఒకటి ముడిపడి పోయినట్లు స్పష్టంగా కనిపిస్తోంది.

## హాస్టల్ విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం చూపితే కఠిన చర్యలు

-మొదటిపేజీ తరువాయి

తీసుకోవాలన్నారు. ఈ మేరకు ఆమె ఒక ప్రకటన ఆదివారం విడుదల చేశారు. శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజ వర్గం ఓడీ చెరువు మండల కేంద్రంలో సాంఘిక సంక్షేమ శాఖ హాస్టల్ లో లక్ష్మీనరసింహా తొమ్మిదో తరగతి, భార్గవ్ ఎనిమిదో తరగతి చదువుతున్నారు. హాస్టల్ సమీపంలోని బైపాస్ రోడ్డులో ఉన్న అయ్యప్ప స్వాములు ఏర్పాటు చేసుకున్న మండపానికి ప్రసాదం కోసం వంట పాత్రలతో వెళ్లారు. అదే సమయంలో ఎదురుగా వస్తున్న కారు ఇద్దరు విద్యార్థులను బలంగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో లక్ష్మీ నరసింహా తలకు బలమైన గాయం కావడంతో అనంతపురం జిల్లా ఆసుపత్రికి తరలించారు. మరో విద్యార్థి భార్గవ్ ను కదిరి ప్రభుత్వాసుపత్రిలో చికిత్స అందజేస్తున్నారు. ప్రమాద ఘటనపై జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, ఎస్పీ సతీష్ కుమార్ తో ఫోన్ లో మాట్లాడి, విద్యార్థులకు మెరుగైన వైద్యమందించాలన్నారు. వంట పాత్రలిచ్చి ప్రసాదం ఎవరు తీసుకు రమ్మనారో తెలుసుకుని బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హాస్టల్ లో ఉండాల్సిన విద్యార్థులు రోడ్డుపైకి ఎందుకొచ్చారని డీఎస్డబ్ల్యూవో రెడ్డి బాలాజీని మంత్రి ఫోన్ లో ప్రశ్నించారు. తక్షణమే గాయపడిన విద్యార్థుల తల్లిదండ్రులకు సమాచారమందించాలని, ప్రమాదానికి కారణమైన వాహనాన్ని సీజ్ చేసి, డ్రైవర్ కేసు నమోదు చేయాలని ఆదేశించారు. విద్యార్థుల సంక్షేమం పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని, సంబంధిత హాస్టల్ సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి సవిత స్పష్టం చేశారు.

## రైతులకు అన్యాయం జరిగితే ఊరుకోం

-మొదటిపేజీ తరువాయి

సంబంధించి నష్టపోతున్నట్లు తన దృష్టికి తీసుకొని వచ్చారన్నారు. ఈ విషయమై అధికారులతో మాట్లాడడం మాట్లాడటం జరిగిందన్నారు. తన సొంత ఊరు కారకంపాడు నుండి వస్తుంటే పక్క గ్రామం అయిన పెద్ద ముత్తేవి నుండి 3 లారీల ధాన్యం లోడ్ చేసుకుని వెళుతుంటే ఆ లారీలను ఆపి ఎక్కడి నుండి వస్తున్నాయి, ధాన్యం ఎంతకు కొనుగోలు చేశారు అని లారీ డ్రైవర్ను అందులోని వారిని అడిగితే తమకు తెలియదని తాము కేవలం రవాణాకు చెందిన వాళ్ళమని గుడివాడ రైల్వే షెడ్ లో వ్యాగిన్స్ లో లోడ్ చేసుకునేందుకు తీసుకెళుతున్నట్లు చెప్పారన్నారు. ఎవరు కొన్నారు వారిని పిలిపించాలని పక్క గ్రామమే కదా అని వారిని అడిగితే ప్రక్క గ్రామం నుండి వారు వచ్చారన్నారు. నాతో మొదట 1550 అని ఆ తరువాత 1450 రూపాయలకు కొనుగోలు చేసినట్లు చెప్పారన్నారు. అంత తక్కువకు కొనుగోలు ఎలా చేశారని చేసే అధికారం ఎవరిచ్చారని ప్రశ్నించానన్నారు. వెంటనే గోనెసంచిలో నుండి ధాన్యాన్ని బయటకు తీసి తేమ శాతం పరీక్షించే యంత్ర పరికరాన్ని తెప్పించి పరిశీలించగా 22 శాతం తేమ ఉందన్నారు
అడిగితే ధాన్యం రంగు మారిందని చెప్పారు. అక్కడే ఒక బేరగాడు ఉంటే ధాన్యాన్ని అరచేతిలో వేసుకుని నూరితే లోపల బియ్యం ఎక్కడ రంగు మారలేదన్నారు. బియ్యం అంతా బాగానే ఉన్నా నూక రంగు మారితే మీకు వచ్చే నష్టమేంటని ప్రశ్నించామన్నారు. ఎవరు దీన్ని తక్కువ ధరకు కొనమని చెప్పారని అంటూ రైతు సేవా కేంద్రంలోని సాంకేతిక సిబ్బందిని పిలిపించామన్నారు.
తేమ శాతం పరికరాన్ని అప్పటికప్పుడు తెప్పించామన్నారు. తేమశాతం పరిశీలిస్తే 22 శాతం ఉందని ధాన్యం బాగుందని ప్రభుత్వ నిబంధనల ప్రకారం తేమశాతం 17 కంటే ఎన్ని పాయింట్లు ఎక్కువ ఉంటే అన్ని కిలోల బియ్యం తగ్గించుకోవలసి ఉంటుందన్నారు. ఆ ప్రకారం 5 కిలోల బియ్యానికి కిలో 24 రూపాయల చొప్పున 120 రూపాయలు తగ్గించాల్సి ఉంటుందన్నారు. ఆ ప్రకారం 1450 రూపాయలు కొనుగోలు చేయడం ఏంటని మిల్లర్లతో మాట్లాడటం జరిగిందన్నారు. 1650 రూపాయలు చెల్లిస్తే గాని లారీలను వెళ్ళనివ్వమని గట్టిగా చెప్పడం జరిగిందన్నారు

## డిసెంబర్ 25న అమరావతిలో బహిరంగ సభ



-మొదటిపేజీ తరువాయి

పోఖ్రాన్ అణుపరీక్షల నుంచి దేశాభివృద్ధి వరకు ఆయన చేసిన ప్రయత్నాలు అపూర్వమని పేర్కొన్నారు. అట్టడుగు వర్గాల జీవితాల్లో వెలుగు నింపడమే ఆయన లక్ష్యమని గుర్తు చేశారు. అన్నమయ్య జిల్లా మదనపల్లిలో అటల్%-%మోదీ సుపరిపాలన యాత్ర బహిరంగ సభలో సీఎం ధామి మాట్లాడారు. వాజ్‌పేయి ఆదర్శాలను కొనసాగిస్తూ ప్రధాని నరేంద్ర మోదీ ఆత్మనిర్భర భారత్‌ను నిర్మిస్తున్నారని ధామి చెప్పుకొచ్చారు. ఆధునిక విమానాశ్రయాలు, గగన్‌యాన్, చంద్రయాన్, వందే భారత్ రైళ్లతో పాటు ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచే పాలన సాగుతోందని తెలిపారు. అంతర్జాతీయ సంస్థలతోపాటు ఎయిమ్స్, ఐఐటీ, ఐఐఎస్ఈఆర్‌లు అన్ని రాష్ట్రాల్లో ఏర్పాటవుతున్నాయని పేర్కొన్నారు. ట్రిపుల్ తలాక్ రద్దు, ఆర్టికల్ 370 రద్దు వంటి నిర్ణయాలతో దేశాన్ని ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా దేశాన్ని ప్రధాని మోదీ నడిపిస్తున్నారని ధామి అన్నారు. అయోధ్య రామ మందిర నిర్మాణం, వారణాశి-ఉజ్జయినీ మాస్టర్ ప్లాన్‌లు, కేదార్‌నాథ్-బద్రీనాథ్ అభివృద్ధితో సనాతన ధర్మ పరిరక్షణ గొప్పగా జరుగుతోందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖలో గూగుల్ డేటా సెంటర్, క్వాంటమ్ కంప్యూటింగ్, రక్షణ ఉత్పత్తులు వంటి అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని, కూటమి పాలనలో తిరుపతి ఆధ్యాత్మిక పవిత్ర క్షేత్రంగా మరింత విరాజిల్లనుందని ధామి అన్నారు. డిసెంబర్ 25న అమరావతిలో బహిరంగ సభ ఉంటుందని సీఎం ధామి ఈ సందర్భంగా ప్రకటించారు.
ఉత్తరాఖండ్ అభివృద్ధిలో కొత్త ఊపిరి పోస్తూ దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని చెప్పిన ధామి, లవ్ జిహాద్, మతమార్పిడులు, యూనిఫాం సివిల్ కోడ్‌పై పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. చివరగా, ప్రతి ఒక్కరూ స్వదేశీ వస్తువులు కొనుగోలు చేయాలని సంకల్పం తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. వాజ్‌పేయి శత జయంతి సంవత్సరంలో ఏపీ బీజేపీ నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాల్గొనడం గౌరవంగా భావిస్తున్నానని ధామి అన్నారు. వాజ్‌పేయి జాతీయవాదం, ప్రజాస్వామ్య విలువలు, మానవతావాదానికి ప్రతీకగా నిలిచిన గొప్ప రాజనీతిజ్ఞుడని కొనియాడారు. ఆయన హయాంలో పోఖ్రాన్ అణు పరీక్షలు, స్వర్ణ చతుర్భుజి రహదారి ప్రాజెక్ట్, ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన, టెలికాం విప్లవం వంటి చరిత్రాత్మక విజయాలు దేశం సాధించిందని గుర్తుచేశారు. జాతీయ ప్రయోజనాలే ముఖ్యమైనప్పుడు రాజకీయ భేదాలను ఎలా అధిగమించవచ్చో సంకీర్ణ ప్రభుత్వాన్ని విజయవంతంగా నడిపి నిరూపించారని తెలిపారు. వాజ్‌పేయి ఆశయాలే ప్రధాని నరేంద్ర మోదీ సుపరిపాలనకు స్ఫూర్తి అని ధామి పేర్కొన్నారు. స్టార్టప్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా, డిజిటల్ ఇండియా వంటి కార్యక్రమాలతో దేశం స్వావలంబన దిశగా పయనిస్తోందన్నారు. ఆర్టికల్ 370 రద్దు, ట్రిపుల్ తలాక్ నిర్మూలన, అయోధ్యలో రామ మందిర నిర్మాణం వంటి నిర్ణయాలు 'ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్' దార్శనికతను బలపరిచాయని వివరించారు.
ఈ సందర్భంగా ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ధామి ప్రశంసించారు. పోలవరం ప్రాజెక్టుతో పాటు, రాబోయే పారిశ్రామిక, సెమీకండక్టర్ యూనిట్ల ఏర్పాటుపై అభినందనలు తెలిపారు. వాజ్‌పేయి స్ఫూర్తితోనే ఉత్తరాఖండ్ రాష్ట్రం ఏర్పడిందని, నేడు ప్రధాని మోదీ మార్గనిర్దేశంలో తమ రాష్ట్రం శరవేగంగా అభివృద్ధి చెందుతోందని ఆయన అన్నారు.

# మురళీ కుటుంబానికి తెదేపా పార్టీ అండగా ఉంటుంది


జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
10 Dec 2025 - Page 12

## మా కుటుంబాన్ని ఆదుకోండి
## మనుబోలు మురళీ కుటుంబం వేడుకోలు

రోడ్డు ప్రమాదంలో వెన్నెముక విరగడంతో మంచానికే పరిమితమైన మురళి...
ఇప్పటి వరకు దాదాపు ?3 లక్షల వరకు ఖర్చు

**దువ్వూరు, డిసెంబర్ 09 (ప్రజా జ్యోతి)** కడప జిల్లా దువ్వూరు మండలం దువ్వూరు గ్రామానికి చెందిన మనుబోలు మురళీ, అతని భార్య మనుబోలు వెంకటలక్ష్మి దంపతులు ఇద్దరు చిన్న పిల్లలతో జీవనోపాధి కోసం మొక్కల నర్సరీతో పాటు చిన్నపాటి గాజుల వ్యాపారం చేసుకుంటూ కుటుంబాన్ని నెట్టుకొస్తున్నారు. రోజువారీ కూలీతో సమానంగా పనిచేస్తూ, ఏదోలా పొట్ట పోసుకుంటున్న కుటుంబానికి అక్టోబర్ 10 వ తేదీన జరిగిన రోడ్డు ప్రమాదం భారీ కుదుపు తీసుకువచ్చింది.మైదుకూరు నుండి దువ్వూరు ప్రయాణంలో జరిగిన ప్రమాదంమైదుకూరులో పని ముగించుకుని దువ్వూరుకు తిరిగి వస్తుండగా, వారు ప్రయాణిస్తున్న ఆటో వెనుక భాగానికి వేగంగా వచ్చిన కారు ఢీకొట్టింది. ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉన్నప్పటికీ మురళి అప్పట్లో స్వల్ప గాయాలతో బయటపడ్డాడు.అయితే కొద్ది గంటల తర్వాత వెన్ను భాగంలో తీవ్రమైన నొప్పి వచ్చే సరికి పరిస్థితి ఆందోళనకరంగా మారింది.ఈ ఘటన చాపాడు మండలం ద్వారకనగర్ గ్రామ సమీపంలో చోటుచేసుకోగా,చాపాడు పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రమాదం జరిగిన వెంటనే మురళిని అంబులెన్స్ లో ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ప్రభుత్వ ఆసుపత్రుల చుట్టూ తిరుగుతూ చివరకు ప్రైవేట్ దవాఖానలోనే చికిత్స ప్రొద్దుటూరులో చికిత్స చేయలేమని తెలిపిన వైద్యులు,మురళిని కడప రిమ్స్‌కు పంపించారు. అక్కడ వైద్యులు పరిశీలించిన తర్వాత "వెన్నెముక విరిగిందొ వెంటనే ప్రత్యేక చికిత్స అవసరం" అని చెప్పారు.సరైన చికిత్స కోసం మురళిని కుటుంబ సభ్యులు కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అక్కడ వైద్యుల స్పందన సరిగా లేకపోవడంతో మరియు అక్కడ సరైన వసతులు లేవని చెప్పడంతో తిరిగి కడప పట్టణంలోని ప్రైవేట్ హోలిస్టిక్ ఆసుపత్రిలో చేరవలసి వచ్చింది.ఇలా ప్రభుత్వ ఆసుపత్రుల మధ్య తిరుగుతూనే విలువైన సమయం వ్యర్థా కాగా, చివరకు ప్రైవేట్ ఆసుపత్రిలో వెన్నెముక చికిత్స, స్కానింగ్‌లు, శస్త్రచికిత్సా పరీక్షలు, ఔషధాలు, మంచం ఛార్జీలు కలిపి ఇప్పటి వరకు దాదాపు ?3 లక్షల వరకు ఖర్చు అయింది. ఇంకా పూర్తిస్థాయి కోలుకునేందుకు మరికొన్ని నెలలు పడుతుందని వైద్యులు చెప్పారు.
ఆదాయం ఆగిపోయి% అప్పులు మాత్రం పేరుకుపోంయమురళి పనిచేసే స్థితిలో లేకపోవడంతో వారి కుటుంబ ఆర్థిక పరిస్థితి మరింత క్షీణించింది. ఒక వైపు చిన్నపాటి వ్యాపారం నిలిచిపోవడం, మరో వైపు పిల్లల చదువులు, ఇంటి అవసరాలుఇవన్నీ భారంగా మారాయి.తమకు ఇప్పుడున్నదంతా మనస్సుతో చేసిన అప్పులు మాత్రమే అని, "డబ్బు లేకపోతే చికిత్స ఎలా చేయాలి?" అని కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతం అవుతున్నారు.



### ప్రజా జ్యోతి వార్తను చూసి స్పందించిన - దువ్వూరు తెదేపా పట్టణ అధ్యక్షులు పాపినేని రాంబాబు

**దువ్వూరు,డిసెంబరు 14 ( ప్రజా జ్యోతి )** మా కుటుంబాన్ని ఆదుకోండి అనే శీర్షికన ఈ నెల 9 వ తేదీన ప్రజా జ్యోతి దినపత్రిక లో ప్రచురితమైన వార్తను చూసి ఆదివారం దువ్వూరు తెదేపా పట్టణ అధ్యక్షులు పాపినేని రాంబాబు స్పందించారు.ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై మంచానికే పరిమితమైన దువ్వూరు గ్రామానికి చెందిన మునుబోలు మురళిని పరామర్శించి.మురళి సమస్యను మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ దృష్టికి తీసుకువెళ్లి అతని అవసరమైన సీఎంఆర్ఎఫ్ మరియు ఇన్సూరెన్స్ మరియు ప్రభుత్వ పింఛను ఇప్పిస్తానని భరోసా ఇవ్వడం జరిగింది.

# సినిమాల్లో విలన్ పాత్రకు రెడ్డి పేరు పెడితే సహించేది లేదు

### - రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ జాతీయ అధ్యక్షుడు యర్రపురెడ్డి సురేంద్రరెడ్డి

**డిసెంబర్ 14 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** తెలుగు సినిమా పరిశ్రమలో కొన్ని సినిమాల్లో విలన్/ నెగిటివ్ పాత్రలకు పదే పదే రెడ్డి అనే కులపేరును జోడిస్తూ చూపించడం పట్ల రెడ్డి కులానికి చెందిన ప్రజలు తీవ్ర ఆవేదనతో ఉన్నారని తెలిపారు. తాజా ఉదాహరణగా అఖండ 2 సినిమాలో విలన్ పాత్రకు "మద్దిరెడ్డి" అనే పేరు పెట్టడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. సినిమా అనేది వినోదంతో పాటు సమాజంపై ప్రభావం చూపే శక్తివంతమైన మాధ్యమమని, కథ అవసరం పేరుతో ఒక వ్యక్తి చేసే దుర్మార్గాన్ని అతని కులంతో ముడిపెట్టడం సరికాదని అన్నారు. విలన్ అనేది వ్యక్తి స్వభావం వల్ల ఏర్పడే పాత్రే తప్ప, అది రెడ్డి కులానికి ప్రతినిధ్యం వహించదని స్పష్టం చేశారు. చాలా సినిమాల్లో హీరో పాత్రలకు కులపేర్లు ఉండవు. కానీ విలన్ పాత్రలకు మాత్రం రెడ్డి అనే పేరు పెట్టడం ఒక రొటీన్‌గా మారిందన్న



భావన కలుగుతోందని ఆయన పేర్కొన్నారు. ఇది కావాలనే చేసినా, తెలియక చేసినా, దాని ప్రభావం మాత్రం రెడ్డి కులాన్ని సమాజంలో నెగిటివ్‌గా చూపించడమే అవుతుందని హెచ్చరించారు. రెడ్డి కులం అంటే గుండాతనం మాత్రమే కాదని, రైతులు, సైనికులు, విద్యావేత్తలు, సమాజ సేవకులు, దేశానికి త్యాగం చేసిన అనేక మంది రెడ్లు ఈ సమాజంలో ఉన్నారని గుర్తు చేశారు. అలాంటి కులాన్ని పదే పదే విలన్ పాత్రలతో ముడిపెట్టడం వినోదం కాదని, అది మేథో బాధ్యతలేమికి నిదర్శనమని వ్యాఖ్యానించారు. ఇకపై కూడా సినిమాల్లో రెడ్డి కులాన్ని విలన్‌గా చూపిస్తే, రెడ్డి సమాజం మౌనంగా సహించే పరిస్థితి లేదని స్పష్టం చేశారు. విలన్ పాత్రలకు రెడ్డి అనే కులపేరును ఉపయోగించడం కొనసాగితే, చట్టబద్ధమైన మార్గాల్లో, ప్రజాస్వామ్యబద్ధంగా గట్టి స్పందన వ్యక్తం చేస్తామని హెచ్చరించారు. ఇది ఏ ఇతర కులంపై ద్వేషంతో చేసిన ప్రకటన కాదని, అన్ని కులాలను గౌరవిస్తూనే రెడ్డి కుల గౌరవాన్ని కాపాడుకోవాలనే న్యాయమైన అభ్యంతరం మాత్రమే అని ఆయన తెలిపారు. సినిమా విలన్ వ్యక్తి స్వభావం వల్ల రావాలి. కులం వల్ల కాదు. రచయితలు, దర్శకులు, నిర్మాతలు ఇకనైనా ఈ ధోరణిని వెంటనే ఆపి, బాధ్యతాయుతమైన రచన వైపు అడుగులు వేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# నీకు సూది చెక్కి శాశ్వతంగా రాజకీయ సమాధి కడతారు

### వైకాపా ఇన్చార్జి ,ఎమ్మెల్సీ పొన్నపురెడ్డి రామసుబ్బారెడ్డి

**జమ్మలమడుగు టౌన్ (ప్రజా జ్యోతి వీసీ పుల్లయ్య న్యూస్)** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి చోట వైకాపా అభ్యర్థిని నిలబెడతామని వైకాపా ఎమ్మెల్సీ పొన్నపురెడ్డి రామసుబ్బారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం రోజు స్థానిక పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. అనంతరం రామ సుబ్బారెడ్డి మాట్లాడుతూనేను సోది నారాయణ రెడ్డి కాదు సూది నారాయణ రెడ్డి అంటావు. సూది చెక్కుతా అంటావు.ఇది నిజమే.2004 లో మీ అన్న నారాయణరెడ్డి కి సూది చెక్కి ఎమ్మెల్యే టికెట్ తెచ్చుకున్నావు 2024 లో మీ అన్న కొడుకు భూపేష్ కు సూది చెక్కి ఎమ్మెల్యే టికెట్ తెచ్చుకున్నావు.2029 లో ప్రజలు నీకు గునపం చెక్కి శాశ్వతంగా రాజకీయ సమాధి కడతారు.పెన్నా చిత్రావతి నుండి దొంగ ఇసుక అమ్ముకుంటూ కోట్లకు పడగలెత్తి అహంకారంతో మాట్లాడుతున్నావు. ఈరోజు అవినీతి సొమ్ముతో ఒక్కొక్క కారు 3 కోట్లు 4 కోట్లు పెట్టి కొని తిరుగుతున్న. అవినీతి సామ్రాజ్యాన్ని స్థాపించావు పులివెందుల జడ్పిటిసి ఉప ఎన్నిక గురించి ఆది నారాయణరెడ్డి మాట్లాడడానికి సిగ్గు ఉండాలి. జమ్మలమడుగు నియోజకవర్గం నుండి వందల మందిని తీసుకెళ్లి దొంగ ఓట్లు వేయించి అప్రజాస్వామికంగా చేశావ్. దాన్ని కూడా గెలుపుగా చెప్పుకుంటున్నావు. ఇంత సిగ్గుమాలిన రాజకీయాలు చేస్తూ అవినాష్ రెడ్డి గురించి మాట్లాడటానికి సిగ్గులేదా. ముద్దనూరు ఎంపీపీ ఎన్నికల్లో పేదవారైన ఓసి, బిసి, ఎస్సి ఎంపీటీసీ లకు ఉన్న విలువలు కూడా నీకు లేవు. వాళ్ళను నీ చెంచాలతో భయపెట్టాలని చూసిన ప్రలోభాలకు గురిచేయాలని చూసినా వాళ్ళు లొంగలేదని నీ ఏడుపు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల గురించి 9 వ తేదీ చంద్రబాబుతో మాట్లాడి




వచ్చా అన్నావు. అంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలవలేని అని నీకు భయం పట్టుకుంది కాబట్టి చంద్రబాబు దగ్గరికి పోయి పులివెందుల జడ్పిటిసి ఉపఎన్నికల్లో లాగానే ఇక్కడ కూడా అధికార దుర్వినియోగం చేయడానికి సహకరించమని అడిగావు.నీ పప్పులు ఉడకవు. నీకు భయపడే వాడు ఎవడు లేడు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతీ చోట పోటీ నిలబెట్టి గెలిచితీరతాం నా కుటుంబం గురించి మాట్లాడతావు. 1993 లోనే కల్తీ సారాయి తయారుచేసావు. అది తాగి మైదుకూరులో 22 మంది చని పోతే మీ అన్న నారాయణ రెడ్డిని పిడి యాక్ట్ కింద అరెస్ట్ చేశా రు. నువ్వు కూడా కుటుంబ గురించి మాట్లాడతావుఏపీ బాలయోగి గురుకుల పాఠశాల గురించి మాట్లాడతావు.ఆ స్కూల్ గుండ్లకుంటలో ఏర్పాటు చేశాం. హాస్టల్ గదులు పూర్తి అయ్యి స్కూల్ గదుల పనులు జరుగుతున్న సమయంలో కొన్ని రోజులు తరగతులు గుడి ప్రాంగణంలో జరిగాయి. అదేదో నేరమైనట్లు మాట్లాడుతున్నావు.ఈరోజు అక్కడికి పోయి చూడుపో. ఆ పాఠశాలకు 10 ఎకరాల స్థలం ఉచితంగా ఇచ్చా. 16 కోట్లు పెట్టి పాఠశాల కట్టించా నువ్వే ఓర్చుకోలేక ఆ పాఠశాల గుండ్లకుంటలో ఉండకుండా చేయడానికి ప్రయత్నించావు. నేను హైకోర్టుకు వెళ్లి తిరిగి పాఠశాల అక్కడ ఏర్పాటు చేశా. ఒక లెక్చరర్ గా ఉద్యోగం చేసిన వ్యక్తికి ఉండాల్సిన కనీస విలువలు లేకుండా అబద్ధాలు మాట్లాడతావు. నోటికి ఏది వస్తే అది మాట్లాడతావు. అప్రజాస్వామిక పనులు,అవినీతి పనులు చేస్తున్నావు. నువ్వు నా చదువు గురించి మాట్లాడుతుతావు. ఓడిపోయినా నేను నిజాయితీగా ఉన్నా. ఇక్కడే ప్రజలతోనే ఉంటాను. నువ్వు ఓడిపోతే రాష్ట్రం వదిలి పెట్టి పోతావని ఆయన ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి పై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. మున్సిపల్ వైస్ చైర్మన్ మంగ దొడ్డి సింగరయ్య, మోహన్ రెడ్డి వైకాపా నాయకులు పాల్గొన్నారు.

# జగదుర్తి గ్రామంలో రీ-సర్వేలు రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### ఎం. విక్రమ్


**డోన్ ప్రజా జ్యోతి న్యూస్ :** డోన్ మండలం జగదుర్తి గ్రామ రెవెన్యూ పరిధిలో కూటమి ప్రభుత్వం చేపట్టిన "రీసర్వే ప్రాజెక్ట్" లో భాగంగా రీ-సర్వే పనులు చురుగ్గా సాగుతు న్నాయి. ఈ సందర్భంగా సర్వేయర్ ఎం. విక్రమ్ మాట్లాడుతూ, గ్రామంలోని రైతులందరూ ఈ రీ-సర్వే ప్రక్రియకు తప్పకుండా హాజరుకావాలని కోరారు.ముఖ్యంగా సోమవారం నాడు "వరి మల్లు" చెరువు ప్రాంతంలో సర్వే బృందం పర్యటించనున్నట్లు ఆయన తెలిపారు. రైతులు తమ పొలాల వద్ద దగ్గరుండి, భూములను కొలిపించుకోవాలని సూచించారు. ఏవైనా గట్టు సమస్యలు ఉన్నా, లేదా రెవెన్యూ రికార్డుల్లో పేర్లు, విస్తీర్ణంలో తప్పులు ఉన్నా.. సర్వే సమయంలోనే అధికారుల దృష్టికి తీసుకువస్తే అక్కడికక్కడే పరిష్కార మార్గం చూపబడుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులందరూ వినియోగించుకోవాలని సర్వే బృందం కోరింది.సర్వేయర్ మహాలక్ష్మి, గ్రామ తలారి శేఖర్, వీఆర్వో శ్యాంసుందర్ పాల్గొన్నారు.



# ప్రజా గమనిక -కమలాపురం మండలం

**డిసెంబర్ 14 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** కడప రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్తేది: 15-12-2025 ఎ సమయం: ఉదయం 10.00 గంటలకు
కమలాపురం తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించబడే ప్రజా సమస్యల పరిష్కార సమావేశానికి హాజరవుతున్నారు. ఈ కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు అందరూ హాజరవుతారు. ఏ అంశానికి సంబంధించిన సమస్యలు / వినతులు ఉన్నా ప్రజలు, కడప జిల్లా కేంద్రానికి వెళ్లకుండా, ఇక్కడే తమ వినతులను సమర్పించుకోవచ్చును. కమలాపురం మండలానికి చెందిన ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి తప్పనిసరిగా హాజరుకావాలని విజ్ఞప్తి.

# మైదుకూరు పట్టణం బంగ్లా కాలువలో కుళ్ళిన స్థితిలో గుర్తు తెలియని శవం!



**డిసెంబర్ 14 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** మనిషి మృతదేహంతో పాటు రెండు పొట్టేళ్ల కలేబరాలు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని పరిశీలన. కొత్తగా బాధ్యతలు తీసుకున్న సబ్ ఇన్స్పెక్టర్ టీవీఎన్ చిరంజీవి నేతృత్వంలో సిబ్బంది మున్సిపాలిటీ కార్మికులు శవాన్ని బయటకు తీసే ప్రయత్నం. ఇతర సమాచారం తెలియాల్సి వుందని పై అధికారి సీఐ రమణ రెడ్డి వచ్చాక తదుపరి విచారణ జరిపి పూర్తి వివరాలు వెల్లడిస్తామని తెలిపిన ఎస్సై చిరంజీవి. మృతుని వివరాలు, ఇది ప్రమాదవశాత్తా?, లేక మరో కోణమా విచారణలో తెలుస్తుందని తెలిపిన పోలీసులు.

# కిర్లంపూడిలో ఘనంగా పూర్వ విద్యార్థులు అపూర్వ సమ్మేళనం.





**కాకినాడ జిల్లా కిర్లంపూడి ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి :** కాకినాడ జిల్లా మండల కేంద్రమైన కిర్లంపూడి కొక్కొండ రామ శేషగిరిరావు పంతులు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థులు అపూర్వ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. 1986- 87 సంవత్సరంలో పాఠశాలలో 10వ తరగతి చదువుకున్నారు. పదవ తరగతి చదువు అనంతరం ఉన్నత చదువుల కోసం విడిపోయి వివిధ రంగాల్లో స్థిరపడి,పెళ్లిళ్లు చేసుకుని పిల్లాపాపలతో కుటుంబ జీవితాన్ని హాయిగా గడుపుతున్నారు. పదవ తరగతి చదివి సుమారు 38 సంవత్సరాలు కావస్తుంది. తమ చిన్ననాటి స్నేహితులను కలుసుకోవాలని ఎవరికో వచ్చిన తలంపుతో కొందరు స్నేహితులు కలిసి ఆదివారం స్థానిక కొక్కొండ రామ శేషగిరిరావు పంతులు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అపూర్వ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పూర్వ విద్యార్థులు కుటుంబ సమేతంగా హాజరై పాఠశాలలో చేసిన చిన్ననాటి చిలిపిశేష్టలను, తీపి గుర్తులను నెమరు వేసుకున్నారు. చిన్ననాటి స్నేహితులను కలుసుకుని ఒకరికొకరు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తమకు చదువు చెప్పిన గురువులను గుర్తుంచుకొని పాఠశాలకు తీసుకువచ్చి ఘన సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ తమ చిన్ననాటి స్నేహితులను కలుసుకొని ఆనందంగా గడపడం చాలా సంతోషంగా ఉందన్నారు. గత ఐదు సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం ఈ అపూర్వ సమ్మేళన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి వ్యయ ప్రయాసాలకు ఓర్చి సుదూర ప్రాంతాల నుండి కుటుంబ సమేతంగా తరలివచ్చిన పూర్వ విద్యార్థులు,చిన్ననాటి స్నేహితులకు పలువురు పూర్వ విద్యార్థులు పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కిర్లంపూడి మాజీ సర్పంచ్ పెంటకోట నాగబాబు, పెంటకోట సాయిబాబు,రెడ్నం రాజు, శరకణం రాజు, పొన్నాడ పవన్ కుమార్,దేవరకొండ శ్రీనివాసరావు,భజన శ్రీను, రెడ్నం చంద్రకళ,రేణుక, దువ్వూరి దుర్గాభవాని,రాపేటి సుబ్బలక్ష్మి,పద్మజ పలువురు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు

# జిల్లా స్థాయి ఖో-ఖో ఎంపికలు 16న

**చింతకొమ్మ దిన్నె ప్రజాజ్యోతి న్యూస్. :** చింతకొమ్మదిన్నె మండలం కృష్ణాపురంలోని నారాయణ రెసిడెన్షియల్ పాఠశాలలో ఈ నెల 16వ తేదీ (మంగళవారం) ఉదయం 9 గంటలకు జిల్లా స్థాయి ఖో-ఖో క్రీడాకారుల ఎంపికలు నిర్వహించనున్నట్లు జిల్లా ఖో-ఖో సంఘం అధ్యక్షుడు కే. రామ సుబ్బారెడ్డి, కార్యదర్శి జై నరేంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఎంపికలు జూనియర్స్ మరియు సీనియర్స్ విభాగాల్లో నిర్వహించనున్నట్లు వారు పేర్కొన్నారు.
జూనియర్స్ విభాగం:01-01-2008 తరువాత జన్మించి, 18 సంవత్సరాల లోపు వయస్సు కలిగిన క్రీడాకారులు అర్హులు.
సీనియర్స్ విభాగం:18 సంవత్సరాలు పైబడిన క్రీడాకారులు అర్హులని తెలిపారు.
జిల్లా జూనియర్ జట్టుకు ఎంపికైన క్రీడాకారులు డిసెంబర్ 19, 20, 21 (19-12-2025 నుండి 21-12-2025) తేదీల్లో ప్రకాశం జిల్లా జే. పంగులూరులో జరిగే రాష్ట్ర స్థాయి ఖో%-%ఖో పోటీల్లో పాల్గొనాల్సి ఉంటుందన్నారు.
అలాగే, జిల్లా సీనియర్ జట్టుకు ఎంపికైన క్రీడాకారులు డిసెంబర్ 24 నుండి 26 (24-12-2025 నుండి 26-12-2025) వరకు కృష్ణా జిల్లా గుడివాడలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి ఖో%-%ఖో పోటీల్లో పాల్గొనాల్సి ఉంటుందని తెలిపారు.

# మాలమహానాడు వ్యవస్థాపకులు స్వర్గీయ పి.వి.రావు వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించిన మాల మహానాడు నాయకులు.



**పాలకొల్లు, డిసెంబర్ 14 ప్రజాజ్యోతి న్యూస్ :** మాలమహానాడు వ్యవస్థాపకులు అన్న స్వర్గీయ పి.వి.రావు 20వ వర్ధంతిని పురస్కరించుకుని మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు గుమ్మాపు సూర్యవరప్రసాద్ రావు నాయకత్వంలో పాలకొల్లు గాంధీ బొమ్మల సెంటర్ వద్ద పివి రావు వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించి ఘనంగా నివాళులర్పించారుఈ సందర్భంగా ముందుగా ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం స్వర్గీయ పి.వి. రావుగారి ఫ్లెక్సీకి పూలమాలలు వేసి ఆయన నివాళులు అర్పించి జాతి కోసం చేసిన పోరాటాన్ని స్మరించారు.ఈ సందర్భంగా మాల మహానాడు అధ్యక్షులు గుమ్మాపు సూర్య వరప్రసాదరావు మాట్లాడుతూ, డా. బి.ఆర్. అంబేద్కర్ ఆశయ సాధనకై స్వర్గీయ పి.వి.రావు తన జీవితాంతం అంకితభావంతో పనిచేశారని కొనియాడారు.దళితుల సమగ్ర అభివృద్ధి, సంక్షేమ పథకాల సాధన, దళితుల ఐక్యత కోసం నిరంతరం పోరాటం సాగించిన మహోన్నత నాయకుడని పేర్కొన్నారు.ముఖ్యంగా ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక ఉద్యమంలో అగ్రభాగాన నిలిచి, ఆ ఉద్యమం కోసం తన ప్రాణాలను సైతం త్యాగం చేసిన గొప్ప పోరాట యోధుడిగా ఆయన చరిత్రలో నిలిచిపోతారని తెలిపారు. అలాంటి వ్యక్తినిఆయన చేసిన పోరాటాన్ని నేడు తలుచుకోవడం తన అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు .కార్యక్రమంలో దళిత నాయకులు మానుకొండ శ్రీనుబాబు, కొర్రపాటి వీరాస్వామి, పీతాని పుష్పరాజు, ఉప్పె పండుబాబు, వర్ధనపు పెదకాసు, చేరుగొండి పద్మకిశోర్, ఆనంద్ తదితరులు పాల్గొని స్వర్గీయ పి.వి. రావుగారికి ఘన నివాళులు అర్పించారు.

# ఏపీ ఎన్జీవోస్ నూతన కార్యవర్గం ఏకగ్రీవం ఎన్నిక



**డోన్ ప్రజా జ్యోతి :** ఏపీ ఎన్జీవోస్ డోన్ తాలూకా యూనిట్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి రాజశేఖప్రకటించారు.నూతన కార్యవర్గ అధ్యక్షులు సెమీ ఉల్లా వైద్య ఆరోగ్యశాఖ,కార్యదర్శి నాగ కేశవులు, ఐటిఐ డిపార్ట్మెంట్ కోశాధికారి మహమ్మద్ రఫీ పశుసంవర్ధక శాఖఅసోసియేట్ ప్రెసిడెంట్ పురుషోత్తమ రెడ్డి, వైద్య ఆరోగ్యశాఖ,ఉపాధ్యక్షులు రవిచంద్ర, పశుసంవర్ధక శాఖజాయింట్ సెక్రటరీలు జాయింట్ సెక్రటరీ లక్ష్మీ బాయ్ హాస్టల్ వెల్ఫేర్,ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీకి పలువురు ఉద్యోగులు మరియు సంఘం నాయకులు అభినందనలు తెలిపారు.

# ద్విచక్ర వాహనం,బొలెరో ఢీ

## అక్కడికక్కడే ఇద్దరు మృతి





**దువ్వూరు, డిసెంబరు 14 ( ప్రజా జ్యోతి )**దువ్వూరు మండలం మురళీ నగర్ గ్రామం సమీపంలో ఉన్న నల్ల వంక వద్ద ఆదివారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో అక్కడికక్కడే ఇద్దరు మృతి చెందారు. వివరాల్లోకెళితే దువ్వూరు మండలం గోపాలపురం గ్రామానికి చెందిన చిట్టీబోయిన ఎల్లయ్య (60) నేలటూరు గ్రామానికి చెందిన చాగలేటి ప్రతాప్ రెడ్డి ( 62 ) ఇద్దరు కలిసి దువ్వూరు గొడౌన్ లో పని నిమిత్తం కొరకు ద్విచక్ర వాహనంలో వచ్చి,పని ముగించుకుని తిరిగి ప్రయాణంలో మురళీ నగర్ గ్రామ సమీపం వద్ద ఉన్న నల్ల వంక వద్ద నంద్యాల నుంచి ప్రొద్దుటూరు వైపుకు వెళ్తున్న AP39VE 3405 నెంబర్ గల బోలెరో వాహనం వెనక నుంచి ద్విచక్ర వాహనాన్ని ఢీ కొనగా అక్కడికక్కడే ఇద్దరు మృతి చెందారు.విషయం తెలుసుకున్న దువ్వూరు ఎస్ఐ ధనుంజయుడు చేరుకొని సంఘటన స్థలాన్ని పరిశీలించారు.పోస్ట్ మార్టం నిమిత్తం కొరకు మృతదేహాలను ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసిన దర్యాప్తు చేసిన్నట్లు దువ్వూరు ఎస్ఐ ధనుంజయుడు తెలిపారు.

# కృష్ణపట్నం ఆలయాల పరిపాలనలో బాధ్యతగా పనిచేయండి.





## నూతన పాలకవర్గానికి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సూచన.

**ముత్తుకూరు డిసెంబర్ 14 (ప్రజా జ్యోతి)** కృష్ణపట్నం గ్రామం ప్రభుత్వ ఆలయాలకు నూతనంగా ఏర్పడిన నూతన పాలక మండలి బాధ్యతగా పనిచేయాలని సర్వేపల్లి శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సూచించారు. కామాక్షి దేవి సమేత సిద్దేశ్వర స్వామి రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి ఆలయాలకు ఆదివారం నూతన ట్రస్టీ మండలి సభ్యుల పదవి ప్రమాణ స్వీకారం మహోత్సవం ఆదివారం వేణుగోపాలస్వామి ఆలయం నందు జరిగింది. సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకాగా ఆలయాల ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వి గిరి కృష్ణ కార్యక్రమం ఏర్పాట్లను పర్యవేక్షణ చేసి విచ్చేసిన వారందరికీ తగిన సదుపాయాలు కల్పించారు. ఈ సందర్భంగా ఆలయాల నూతన చైర్మన్ గా మామిడాల శ్రీనివాసులు, మరో 9 మందిని ట్రస్టీ మండలి సభ్యులు గా ఎమ్మెల్యే సోమిరెడ్డి సమక్షంలో ఆలయాల ఎగిక్యూటివ్ ఆఫీసర్ పదవి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సోమిరెడ్డి నూతన పాలకవర్గాన్ని అభినందించి సన్మానించారు. అదేవి ధంగా ఆలయాల పాలకవర్గం కూడా ఎమ్మెల్యేను సన్మానిం చింది. అనంతరం ఎమ్మెల్యే సోమిరెడ్డి మీడియాతో మాట్లా డారు . ఆలయాల అభివృద్ధి విషయంలో మొదటినుంచి ప్రణాళిక బద్ధంగా ఉన్నామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలనలో అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో పరిశ్రమల స్థాపనకు భూసేకరణ చేసిన సందర్భంలో ఆలయాల భూములకు నష్టపరిహారం ఇప్పించే ప్రక్రియలో పోరాటం చేసి ఎకరాకు 7 లక్షల 75 వేల రూపాయలు మంజూరు చేయించామని ఆయన గుర్తు చేశారు.రూ.23 కోట్ల దేవస్థాన డిపాజిట్లను కామన్ గుడ్ ఫండ్ కింద రూపంలో ప్రభుత్వం తీసుకునే ప్రయత్నం చేయగా ప్రత్యేక కృషితో వెనక్కి తీసుకొచ్చామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కృష్ణపట్నం ఆలయాలకు రూ.60 కోట్లకు పైగా బ్యాంకు డిపాజిట్లు, 53 కిలోల బంగారం డిపాజిట్ ఉందన్నారు. ఆలయాల అభివృద్ధికి సంబంధించి రూ.2.50 కోట్లతో ఐదు పనులకు టెండర్లు పిలిచినట్లు పేర్కొన్నారు. ముత్తుకూరు మండల కేంద్రంలో కృష్ణపట్నం ఆలయాలకు సంబంధించిన కళ్యాణ మండపం నిర్మాణం చేసేందుకు ప్రభుత్వ భూమిని కేటాయిస్తున్నట్లు శాసనసభ్యులు సోమిరెడ్డి తెలిపారు. నూతన పాలకమండలి అంకితభావం, విలువలు, విశ్వసనీయతగా పనిచేయాలని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు నీలం మల్లికార్జున యాదవ్, మండల తెలుగు యువత కమిటీ అధ్యక్షుడు రాగాల శివకృష్ణ , అన్ని గ్రామాల టిడిపి సీనియర్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సంగం మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన మంత్రి ఆనం.





## మంత్రికి ఘన స్వాగతం పలికిన టీడీపీ నాయకులు, అధికారులు

**ఆత్మకూరు డిసెంబర్ 14,ప్రజా జ్యోతి న్యూస్ :** అభివృద్ధి, సంక్షేమాన్ని సమ్మిళితం చేసుకుంటూ గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి తమ ప్రభుత్వం దృఢ సంకల్పంతో పని చేస్తుందని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు.ఆదివారం ఉదయం సంగం మండలం మాక్తాపురం గ్రామంలో రూ. 63 లక్షలతో నూతనంగా నిర్మించిన సిమెంట్ రోడ్లను మంత్రి ప్రారంభించారు. అలాగే రూ. 32 లక్షలతో గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి శిలాఫలకం ఆవిష్కరించి భూమి పూజ చేశారు. గ్రామానికి విచ్చేసిన మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి గారికి గ్రామ ప్రజలు, నాయకులు ఘన స్వాగతం పలికారు. గ్రామస్తుల కోరిక మేరకు గ్రామంలోని శివాలయాన్ని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సందర్శించారు. శివాలయ నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు సహకారం అందించాలని గ్రామస్తులు మంత్రిని కోరగా, దేవాదాయ శాఖ అధికారులను పంపించి అంచనాలు తయారు చేయించి ఆలయ నిర్మాణాన్ని పూర్తి చేయిస్తామని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చెప్పారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ తమ ప్రభుత్వం అధికారం చేపట్టిన ఈ 18 నెలల కాలంలో అభివృద్ధిని పట్టాలెక్కిస్తూ కోట్లాది రూపాయలతో గ్రామాల్లో మౌలిక వసతులకు ఖర్చు చేస్తున్నట్లు చెప్పారు. మక్కా పురం గ్రామంలో ఈ ఒక్క రోజే అభివృద్ధి పనులు చేపట్టినట్టు చెప్పారు. ఈ ఒక్క గ్రామంలోనే ప్రతి నెలా 209మందికి రూ. 1.33 కోట్లు సామాజిక పింఛన్లు



చెల్లిస్తున్నట్లు చెప్పారు. ఆటో డ్రైవర్ల సేవలో పథకం కింద 11మందికి రూ. 15వేలు చొప్పున చెల్లించినట్లు చెప్పారు. తల్లికి వందనం పథకం కింద 182 మందికి 27.30 లక్షలు జమ చేశామన్నారు. అన్నదాత సుఖీభవ పథకం కింద 66 లక్షల రూపాయలను రైతుల ఖాతాలో జమ చేసినట్లు చెప్పారు. ఒక్క సంగం మండలంలోనే 143 వివిధ పనులకు 12.96 కోట్ల రూపాయలను మంజూరు చేసినట్లు చెప్పారు. పెద్ద ఎత్తున రహదారుల నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు ప్రత్యేకంగా మంత్రి ఆనం ధన్యవాదాలు తెలిపారు. అలాగే సంగం మండలంలో విలేజ్ హెల్త్ క్లినిక్ ల భవన నిర్మాణాలకు రూ. 2.72 కోట్లు మంజూరైనట్లు మంత్రి ప్రకటించారు. త్వరలోనే టెండర్లు పూర్తిచేసి పనులు మొదలు పెడతామని చెప్పారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉన్నప్పటికీ గ్రామాలకు ఏం కావాలో అన్నీ తెలుసుకుని ఆయా ప్రాంతాలను కోట్లాది రూపాయలు వెచ్చించి సమగ్రంగా అభివృద్ధి చేస్తున్నట్లు మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చెప్పారు

### పీఎం సూర్యఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకోండి : మంత్రి ఆనం

విద్యుత్ పొదుపుతో పాటు ఆదాయాన్ని సమకూర్చే అనేక ప్రయోజనాలు ఉన్న ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకాన్ని గ్రామీణ ప్రాంత ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని మంత్రి ఆనం పిలుపునిచ్చారు. ఈ పథకం ద్వారా సోలార్ విద్యుత్ ను ప్రజలకు చేరువ చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యంగా ఆయన చెప్పారు. ఈ పథకం ద్వారా ఎస్సీ ఎస్టీలకు పూర్తి ఉచితంగా సోలార్ విద్యుత్ కనెక్షన్లు అందిస్తున్నట్లు చెప్పారు. బీసీలకు కూడా కేంద్ర ప్రభుత్వ సబ్సిడీతో పాటు 20వేలు రూపాయలు సబ్సిడీ అందించాలని సీఎం చంద్రబాబు నిర్ణయించినట్లు చెప్పారు. ఆత్మకూరు నియోజకవర్గానికి పదివేల కనెక్షన్లు మంజూరు అయినట్లు చెప్పారు. ఈ గొప్ప అవకాశాన్ని ప్రజలందరూ అవగాహన చేసుకొని సద్వినియోగం చేసుకోవాలని ఆనం పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో పావని, పంచాయతీరాజ్ ఈఈ సుబ్బరాజు, తాసిల్దార్ సోమ్లా నాయక్, స్థానిక నాయకులు చెన్నూరు మోహన్ రెడ్డి, సునీల్ రెడ్డి, కేశవ చౌదరి, గిరి నాయుడు, రవీంద్రారెడ్డి, శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కానిస్టేబుల్ నియామక పత్రాల జారీ ఏర్పాట్ల పరిశీలన

**మంగళగిరి డిసెంబర్ 14 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** ఈ నెల 16వ తేదీన మంగళగిరిలోని ఏపీఎస్పీ 6వ బెటాలియన్ ప్రాంగణంలో నిర్వహించనున్న కానిస్టేబుల్ అభ్యర్థులకు నియామక పత్రాల జారీ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్ల పురోగతిని గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఐపీఎస్ ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా స్టేజీ నిర్మాణం, సభా వేదిక వద్ద కేడింగ్ ఏర్పాట్లు, రాకపోకల మార్గాలు, అభ్యర్థులు మరియు వారి కుటుంబ సభ్యులకు కల్పిస్తున్న వసతులు, సూచిక బోర్డులు, త్రాగునీరు, మరుగుదొడ్ల వంటి మౌలిక సదుపాయాలపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. అన్ని ఏర్పాట్లను నిర్దేశిత ప్రణాళిక ప్రకారం త్వరితగతిన పూర్తి చేయాలని



సంబంధిత శాఖల అధికారులను ఎస్పీ ఆదేశించారు. వీఐపీ, వీవీఐపీ భద్రతను దృష్టిలో ఉంచుకుని సభా వేదిక వద్ద ఇన్నర్, ఔటర్ కార్డన్ బందోబస్తు ఏర్పాట్లపై చర్చించి, తగిన సంఖ్యలో పోలీస్ అధికారులు, సిబ్బందిని నియమించాలని సూచించారు. సమన్వయంతో ప్రణాళికాబద్ధంగా పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తామని ఎస్పీ తెలిపారు. ఈ పరిశీలన కార్యక్రమంలో ట్రైనింగ్ డీఐజీ సత్య యేసు బాబు ఐపీఎస్, జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారీయా, అదనపు ఎస్పీలు జి.వి. రమణమూర్తి, ఏటీవీ రవికుమార్, ఏ. హనుమంతు, ఎస్బీ డీఎస్పీ శ్రీనివాసులు, నార్త్ డీఎస్పీ మురళీకృష్ణ తదితర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులు కోరిక నెరవేర్చిన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు







**గుడిబండ, (ప్రజా జ్యోతి) డిసెంబర్ 14 :** గుడిబండ :కేంద్రంలోని ఎం.జె.పి పాఠశాల మరియు కళాశాల విద్యార్థులు ఆటవిడుపు సందర్భంగా సెలవు రోజున బయటకు తీసుకెళ్లాలని కోరిన కోరికను నెరవేర్చుతూ, మడకశిర నియోజకవర్గం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజు ప్రత్యేక చర్యలు చేపట్టారు. విద్యార్థుల అభ్యర్థన మేరకు గుడిబండ హనుమాన్ థియేటర్ యాజమాన్యంతో చర్చించి, విద్యార్థుల కోసం ప్రత్యేక బస్సు సౌకర్యం కల్పించి, వారిని క్షేమంగా తీసుకెళ్లి తిరిగి పాఠశాలకు చేర్చేలా ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ, గతంలో ఎంతమంది ప్రజా ప్రతినిధులు ఉన్నా తమ పాఠశాలపై ఈ స్థాయిలో శ్రద్ధ చూపలేదని, అయితే ప్రస్తుత ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజు ఇప్పటికే 15 సార్లు పాఠశాల సందర్శించి, ఉపాధ్యాయులతో చర్చించి, విద్యా ప్రమాణాలు మెరుగుపరచాలని సూచించారని తెలిపారు. అలాగే, మెనూ ప్రకారం భోజన సదుపాయాల అమలును పరిశీలించి, విద్యార్థుల అభిప్రాయాలు స్వీకరించిన ఎమ్మెల్యేకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, రాష్ట్ర కుంచిటిగవక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకులు, గుడిబండ మండల అధ్యక్షులు లక్ష్మీనరసప్ప, సింగల్ విండో అధ్యక్షులు మద్దనకుంటప్ప, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మంజునాథ్, జిల్లా లింగాయత్ అధ్యక్షులు దుర్గేష్, గుడిబండ ఎంపీటీసీ శశిధర్, ప్రధాన కార్యదర్శి శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# కిమ్స్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం



**డిసెంబర్ 14 డాక్టర్ ప్రతాప్ ప్రజాజ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి ఆదివారం స్థానిక ఎన్జీజీవో అసోసియేషన్ కార్యాలయంలో కిమ్స్ ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు ఎన్జీజీవో అసోసియేషన్ వారు ఏర్పాటు చేసిన గుండె, కంటి, డెంటల్ కు సంబంధించిన ఉచిత హెల్త్ క్యాంప్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన పలు రకాల పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న ఏపీ ఎన్జీవో జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు మాట్లాడుతూ ఏపీ ఎన్జీవో ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు తాలూకా లో నూతన అధ్యక్షుడు రామ సుబ్బయ్య, కార్యదర్శి ప్రమీల ఆధ్వర్యంలో ఉద్యోగులు, ప్రజలకు కిమ్స్ ఆధ్వర్యంలో ఎన్జీవో హెూం లో గుండె, కంటి, డెంటల్ కు సంబంధించిన ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహించడం శుభపరిణా మమన్నారు. రాష్ట్ర అధ్యక్షుడు విద్యాసాగర్, కార్యదర్శి డి. వి. రమణ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం రాగానే గత 6 సంవత్సరాల బెనిఫిట్స్ అన్నీ సామరస్యంగా మాట్లాడి తెప్పించారని, జీఓలో రిటైర్మెంట్ బెనిఫిట్స్, తదితర అంశాలు సవరించేలా చేశారని వివరించారు. వరదల సమయంలో కూడా ఆయన అందుబాటులో వున్నారని, అదే తరహాలో ప్రొద్దుటూరు తాలూకా ఎన్జీవో ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేయడం ఆనందకరమన్నారు. ఉద్యోగ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుని వెళ్ళడం, ముఖ్యమంత్రి పరిష్కారానికి సుముఖత వ్యక్తం చేశారని తెలిపారు. ప్రభుత్వానికి, రాష్ట్ర నాయకత్వానికి మంచి పేరు తెచ్చే లా ప్రొద్దుటూరు తాలూకా ఎన్జీవోలు అందుబాటులో వుండాలని సూచించారు. అనంతరం ప్రొద్దుటూరు తాలూకా ఎన్జీజీవో అధ్యక్షుడు రామ సుబ్బయ్య యాదవ్ మాట్లాడుతూ ఏపీ ఎన్జీవో అసోసియేషన్ ప్రొద్దుటూరు తాలూకా నూతన కమిటీ ఏర్పాటై నెల రోజులు పూర్తయిన సందర్భంగా మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేశామని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి, మాజీ ఎంపిపి నంద్యాల రాఘవరెడ్డి రావడం ఆనందకరమన్నారు. ఉద్యోగుల సంక్షేమానికి కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా ఏపీ ఎన్జీజీవో ప్రెసిడెంట్ శ్రీనివాసులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రసాద్ యాదవ్, జిల్లా కోశాధికారి శ్రీనివాసులు, జిల్లా జాయింట్ సెక్రటరీ పద్మనాభయ్య, తాలూక అధ్యక్షులు రామసుబ్బయ్య యాదవ్, సెక్రటరీ ప్రమీల, కార్యకర్గ సభ్యులు పాల్గొన్నారు.

# ఏసుక్రీస్తు సందేశం మంచికి మార్గం.

## రెవరెండ్ గున్నం రవికుమార్.



**ముత్తుకూరు, డిసెంబర్ 14 (ప్రజా జ్యోతి)** ఏసుక్రీస్తు సందేశం మంచికి మార్గం లాంటిదని రెవరెండ్ గున్నం రవికుమార్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని సిలోయం బాపిస్టుచర్చి నందు ముందస్తు క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. అన్నదానం తోపాటు వస్త్ర దానం కార్యక్రమాలు జరిగినాయి. వేడుకలకు వచ్చిన వారందరికీ భోజనం సదుపాయం కల్పించినారు. కార్యక్రమంలో సంఘ వ్యవస్థాపకులు బూదురు అబ్రహం, చైర్మన్ జి ప్రసూన, కార్యదర్శి బూదురు బాలు విన్సెంట్, జాయింట్ కార్యదర్శి రాజేష్, విశ్వాసులు, దైవ సేవకులు, తదితరులు పాల్గొన్నారు.


# రాజాం పట్టణం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుంది

## – సిఎంఆర్ షాపింగ్ మాల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మక్కా సాయిబాబు నాయుడు




**రాజాం , ప్రజాజ్యోతి న్యూస్:** రాజాం పట్టణం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్న పట్టణం అని తూర్పు కాపు రాష్ట్ర అధ్యక్షులు మక్కా సాయి బాబు నాయుడు అన్నారు. ఆదివారం నాడు రాజాం పట్టణంలో ప్రారంభమైన ప్రముఖ వ్యాపార సంస్థ సిఎంఆర్ ఆహ్వానం మేరకు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంస్థ అధినేత సాయిబాబు నాయుడిని శాలువాతో ఘనంగా సత్కరించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజాం ఇటువంటి ప్రఖ్యాతి చెందిన సంస్థలకు పుట్టినిల్లు అని కొనియాడారు. రాజాం ను ఆనుకుని కొన్ని వందల పల్లె ప్రాంతాలు ఉంటడం వ్యాపార ప్రయోజనాలను మరింత కలిగిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో గొర్లె శ్రీరామ్మూర్తి , లంక మురళీ , దొంతల బంగారి నాయుడు , డాక్టర్ ఎస్ కూర్మ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఉర్దూ లైబ్రరీ, కంప్యూటర్ సెంటర్, ఉర్దూ డిగ్రీ కాలేజ్ ఏర్పాటు చేయాలి



**డిసెంబర్ 14 డాక్టర్ ప్రతాప్ ప్రజాజ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్:** పట్టణంలో ఉర్దూ లైబ్రరీ మరియు కంప్యూటర్ సెంటర్ ఉర్దూ డిగ్రీ కాలేజ్, ఉర్దూ అంగన్వాడీ కేంద్రాలు ఏర్పాటు చేయాలని మూమెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ ప్రతినిధులు కోరారు. ఆదివారం వారు ఈ విషయమై మైదుకూరు రోడ్ కొవ్వూరు గ్రాండ్ కు విచ్చేసిన రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ ఫారుక్ షిబ్లికి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఎంపీజే రాయలసీమ ఇంచార్జ్ ఎండి అయూబ్ ఖాన్ మాట్లాడుతూ పట్టణంలో దాదాపు 70 వేల మంది ముస్లిం జనాభా ఉన్నారని ఇక్కడ ఉర్దూ జూనియర్ కాలేజ్, 3 ఉర్దూ హైస్కూల్, 15 ఉర్దూ ప్రాథమిక పాఠశాలలో ఉన్నాయని వీరు ఉర్దూ డిగ్రీ కళాశాల లేనందున విద్యార్థులు మధ్యలోనే చదువు మానేస్తున్నారని వివరించారు. ఉర్దూ భాష అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం రెండో అధికార భాషగా ఉర్దూ గుర్తించిందని, కావున ప్రొద్దుటూరు పట్టణంలో సత్వరం పై విషయాలను ప్రభుత్వ వెంటనే గుర్తించి ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీజే జిల్లా అధ్యక్షులు జాకీర్ ఉమ్రి, పట్టణ కార్యదర్శి రఫీ, విశ్రాంత ఉపాధ్యాయులు గౌస్ లాజం, వార్డు మెంబర్ సాబీర్, శాంతినికేతన్ హైస్కూల్ అధినేత షఫీ అహ్మద్, సభ్యులు ఎస్పీ ముక్తియార్, మెహమూద్, పరాన్, జహీర్ తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ టిడిపి అధికార ప్రతినిధిగా నాటారి నాగేంద్రబాబు.



**ముత్తుకూరు, డిసెంబర్ 14 (ప్రజా జ్యోతి)** సర్వేపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధిగా తనను పార్టీ అధిష్టానం నియమించినట్లు బ్రహ్మదేవి గ్రామానికి చెందిన పార్టీ సీనియర్ నాయకులు నాటారి నాగేంద్రబాబు ఆదివారం తెలియజేశారు. సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, మం డల పార్టీ అధ్యక్షుడు నీలం మల్లికార్జున యా దవ్, ఐ టీడీపీ ముత్తుకూరు మండల అధ్యక్షుడు సతీష్ నాయుడు, టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షుడు నన్నం దీనయ్య సహకారంతో ఈ అవకాశం లభించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు సోమిరెడ్డికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు అధికార ప్రతినిధి తెలిపారు.

# ప్రైవేటు,పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన.. ఏపీ సి హెచ్ ఆర్ పి యఫ్ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు






**కాకినాడ జిల్లా డిసెంబర్ 14( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్) :** తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరం పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని ఆదివారం ఆంధ్రప్రదేశ్ కన్స్యూమర్ అండ్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు కొట్టేటి నాగ శేషు కుమారి పరిశీలించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే పేషెంట్లతో గౌరవంతో ఉండాలని సూచించారు గడువు ముగిసిన మందులు వాడరాదని చెప్పారు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు.సమయపాలన పాటించాలని కోరారు ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు మందులు సిరంజీలు తదితర వాటిని పరిశీలించారు ఈ కార్యక్రమంలో ఆసుపత్రి డాక్టర్ , హెల్త్ అసిస్టెంట్ ఎం.లక్ష్మణరావు,నర్సులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# విశ్వబ్రాహ్మణ కార్పెంటర్ అసోసియేషన్ ఆత్మీయ సమావేశం






**డిసెంబర్ 14 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** ఆదివారం ఆచార్ల కాలనీ వీరబ్రహ్మేంద్ర స్వామి దేవస్థానంలో ప్రొద్దుటూరు విశ్వకర్మ – విశ్వబ్రాహ్మణ కార్పెంటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశము జరిగింది. ఈ సమావేశం సందర్భంగా పంచ వృత్తుల విశ్వబ్రాహ్మణులు అందరూ ఐక్యం కావాలని ప్రభుత్వం ద్వారా వచ్చే సౌకర్యాలను కల్పించుటకు తమ వంతు కృషి చేస్తామని తెలియజేయడం జరిగింది. ఈ సమావేశం సందర్భంగా నూతన కమిటీని ఏర్పాటు చేసుకోవడం జరిగింది. నూతన కమిటీ గౌరవ అధ్యక్షులుగా ప్రొద్దుటూరు ధనుంజయ ఆచారి, అధ్యక్షులుగా నెమ్మి కంటి నరసింహాచారి, ఉపాధ్యక్షులుగా పగిడేల శంకరయ్య ఆచారి, గాజులపల్లె సుదర్శన ఆచారి, ప్రధాన కార్యదర్శిగా గిద్దలూరు సుబ్రహ్మణ్యం ఆచారి, ఉప కార్యదర్శిగా పెండేకంటి వెంకటసుబ్బయ్య ఆచారి కోశాధికారిగా యాగంటి పల్లె విశ్వరూప చారి, అలాగే డైరెక్టర్లుగా వీర ప్రతాపచారి, ఉదయ్ కుమార్ ఆచారి, హరినాధ ఆచారి, కమ్మర మల్లికార్జున ఆచారి కుళాయి ఆచారి, శిల్పి శ్రీనివాసాచారి, తదితరులను కమిటీలో ఎన్నుకోవడం జరిగింది.

# మద్దిలేటి స్వామి సన్నిధిలో గౌతమ్ కుమార్ రెడ్డి



**డోన్ ప్రజా జ్యోతి న్యూస్ :** బేతంచేర్ల మండలం, ఆర్.ఎస్.రంగాపురం గ్రామం వెలసిన మద్దిలేటి లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం నందు తెలుగుదేశం యువ నాయకులు ధర్మవరం మన్నె గౌతమ్ కుమార్ రెడ్డి మద్దిలేటి స్వామి వారిని ఆదివారం ఉదయం దర్శించుకొని, స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ అర్చకులు ఆయనకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో చనుగొండ్ల కాశి, సీసం గుంతల బబ్లు యాదవ్, కేబుల్ మురళి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నాగవంశ వనభోజన మహోత్సవ కార్యక్రమం

- నాగవంశీయుల ఐక్యత, అభివృద్దే ధ్యేయంగా జరిగిన మహోత్సవం
- ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు
- ఈయనతో పాటు ముఖ్య అతిథులుగా హాజరైన పలు పార్టీల నేతలు
- అధిక సంఖ్యలో పాల్గొన్న నాగవంశ కుటుంబీకులు
- ఆనందోత్సవాల మధ్య సాగిన వనభోజన మహోత్సవం
- నాగవంశ అభివృద్ధికి పలు అంశాలపై చర్చలు
- జాతిని బీసీ డి నుండి బీసీ ఏ లో చేర్చేందుకు ఐక్యతతో కృషి చేయాలి
- రాజకీయాలకు అతీతంగా ప్రతీ ఒక్కరూ నాగవంశ అభివృద్ధికి పాటుపడాలి
- రాష్ట్రంలో ప్రతీ ప్రాంతంలో ఒక కమ్యూనిటీ హాల్ ఏర్పాటుకు కృషి చేస్తా
- జాతి ప్రయోజనమే లక్ష్యంగా చర్యలు చేపడతా : చైర్మెన్ ఎరుబోతు రమణారావు





**తగరపువలస , ప్రజా జ్యోతి న్యూస్ :**నాగవంశీయుల ఐక్యత , అభివృద్దే ధ్యేయంగా నాగవంశ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గాడు అప్పలనాయుడు , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశాఖపట్నం నాగవంశం సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నాడు నాగవంశ వనభోజన మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమం ఆనందపురం నుండి తగరపువలస వెళ్ళే రోడ్డులో ఆర్ తాళ్ళవలస వద్ద లెజెండ్ లే అవుట్ వద్ద ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమానికి ఆంధ్ర రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈయనతో పాటు భీమిలి నియోజకవర్గ ఎమ్మెల్యే ఘంటా శ్రీనివాస రావు తనయుడు ఘంటా రవితేజ, విశాఖ సౌత్ జోన్ ఎమ్మెల్యే కృష్ణ వంశీ , వైకాపా భీమిలి నియోజకవర్గ ఎమ్మెల్యే మజ్జి శ్రీనివాస రావు ( చిన్న శ్రీను ) , అవనాపు విక్రమ్ తో పాటు పలు పార్టీలకు చెందిన ముఖ్య నాయకులు, రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఆరు జిల్లాలకు చెందిన నాగవంశీయులందరూ కుటుంబ సమేతంగా అధిక సంఖ్యలో కార్యక్రమానికి హాజరైయ్యారు. ఆనందోత్సాహాల మధ్య కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా చైర్మెన్ ఎరుబోతు రమణా రావు మాట్లాడుతూ నాగవంశ జాతి అభివృద్దే ధ్యేయంగా ప్రతీ ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఉద్యోగం లో గాని , వ్యాపారంలో గానీ , రాజకీయంలో గానీ ప్రతీ రంగంలో ఉన్నతంగా ఉన్నవారు మన జాతి వారికి తోడ్పాటు అందించడం ద్వారా జాతిలో సభ్యులు అభివృద్ధి చెందుతారన్నారు. అభివృద్ధి లో వెనుకబడిన మన నాగవంశానికి ఇటీవల చేపట్టిన నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్, డైరెక్టర్ల నియామకాలతో నాంది పలికిందన్నారు. వీటితోపాటు రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో విశాఖపట్నంలో ఒక మేయర్ ,డిప్యూటీ మేయర్ కానీ నాగవంశీయులు సాధించాలని కోరారు. 132 కులాల్లో ఒక ఎమ్మెల్యే గాని ,ఒక ఎమ్మెల్సీ గాని లేనినటువంటి జాతి ఏదైనా ఉంది అంటే అది మన నాగవంశం అని ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని మన జాతి ప్రయోజనం కోసం ,భవిష్యత్ తరాల కోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఇందుకోసం బీసీ డి జాబితాలో ఉన్న మన నాగవంశం బీసీ ఏ లోకి మారాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఇందుకోసం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,విద్యా శాఖా మంత్రి నారా లోకేష్ ,బీసీ వెల్ఫేర్ శాఖా మంత్రి సవిత దృష్టికి ఈ విషయానికి తీసుకువెళ్లి అసెంబ్లీ లో ముందుగా బిల్లు ప్రకటించేలా చర్యలు చేపట్టి ఈ విషయాన్ని పార్లమెంట్ లో బిల్లు ఆమోదించేలా చర్యలు చేపట్టడమే ధ్యేయంగా కృషి చేస్తానన్నారు. రాబోయే రోజుల్లో విశాఖ లో మన జాతికి చెందినవారు ఇద్దరు కార్పొరేటర్లు ఉన్న వారు కాస్త పది మంది కార్పొరేటర్లుగా ,కౌన్సిలర్లుగా ముందుకు రావాలని తెలిపాయి. విశాఖనగరంలో రాబోయే రోజుల్లో అతి తొందరలో ఒక కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేస్తామన్నారు. దీంతో పాటు పొందూరు మండలంలో కమ్యూనిటీ హాల్ ఏర్పాటుకు నాగవంశ వెల్ఫేర్ డైరెక్టర్ అనకాపల్లి విజయలక్ష్మి స్థానిక ఎమ్మెల్యే కూన రవికుమార్ తో స్థలాన్ని కేటాయించేందుకు చర్యలు చేపడుతున్నారన్నారు. ఆయా ప్రాంతాల్లో స్థానిక ఎమ్మెల్యేలు , ఎంపీ ల ద్వారా స్థలాన్ని కేటాయిస్తే నాగవంశ కార్పొరేషన్ తరపున సహకారం అందించేలా నిధులు కేటాయించేలా ప్రోత్సాహం అందిస్తానని హామీ ఇచ్చారు.

### వైకాపా పార్టీ తరపున బీసీ ఏ లోకి మార్చేందుకు కృషి చేస్తా : మజ్జి శ్రీను

పార్టీలకు అతీతంగా నిర్వహించే ఇటువంటి కార్యక్రమాలు మరింత ఐక్యతను పెంచుతాయని వైకాపా భీమిలి నియోజకవర్గ ఇంచార్జి ,జిల్లా పరిషత్ చైర్మెన్ మజ్జి శ్రీనివాస రావు అన్నారు. ఎల్లప్పుడూ నాగవంశీయులకు అందుబాటులో ఉంటానని, ఒక కుటుంబ సభ్యునిలా నా సహకారం అందిస్తానని తెలిపారు. ఏదైనా సమస్యకు పరిష్కారం కోరిన తనవంతు కృషి చేస్తానన్నారు.జాతిలో ఉన్నత స్థానంలో ఉన్నవారు క్రింద స్థాయిలో ఉన్నవారినీ అభివృద్ధి చేసేందుకు కృషి చేయాలన్నారు. నాగవంశ జాతి అభివృద్ధికి ఉపయోగపడే బీసీ డి జాబితా ముందు బీసీ ఏ లోకి మార్చేందుకు పార్టీ తరపున తోడ్పాటు అందిస్తామన్నారు.

### ఎన్నో ఏళ్ల బీసీ ఏ ప్రతిపాదనను నెరవేర్చుకుందాం : అవనాపు విక్రమ్

నాగవంశ అభివృద్దే ధ్యేయంగా ఎన్నో ఏళ్ల బీసీ ఏ లోకి మార్చాలన్న ప్రతిపాదనను ఉమ్మడి ప్రభుత్వంలో నెరవేర్చుకుందామని అవనాప్ విక్రమ్ పిలుపునిచ్చారు. జాతి ప్రయోజనానికి ,ఔన త్యానికి ,భవిష్యత్ తరాల అభివృద్ధికి తోడ్పడేలా అందరం సమష్టిగా కృషి చేద్దామని తెలిపారు.

### చైర్మెన్ పదవి ప్రభుత్వానికి నాగవంశీయుల మధ్య వారధి : ముగ్గు రామారావు

నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ పదవి ప్రభుత్వానికి, నాగవంశీయులకు మధ్య వారధిలా పనిచేస్తుందని ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా నాగవంశ సంక్షేమ సంఘం కార్యదర్శి ముగ్గు రామారావు అన్నారు. కష్టపడే తత్వం ఉంది కాబట్టి బీసీ డి నుండి బీసీ ఏ లోకి మార్పును ఎలా అయినా సాధిస్తారనే నమ్మకం నాగవంశీయుల్లో కలిగిందని తెలిపారు. నాగవంశీయులకు నిజమైన స్వాతంత్ర్యాన్ని తీసుకువచ్చేందుకు అందరూ సమిష్టిగా పోరాడి ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకువద్దామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్లు గాడు సన్యాసి రావు ,అనకాపల్లి విజయలక్ష్మి , బోనీ కుమార స్వామి, హనుమంతు శంకర్ రావు , మొకర ఆదిబాబు తో పాటు పలువురు డైరెక్టర్లు ,కాళ్ళ గౌరీ శంకర్ , జరజాపు ఈశ్వర రావు , కుల పెద్దలు ,అవనాపు వీర్రాజు , లింగిబోతు జనార్ధన , బుగత నరసింహ రావు , వీర్రాజు ,, కొండల శ్రీనివాస్,బాయి వెంకట రావు ,వివిధ జిల్లాలకు చెందిన నాగవంశ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.







# గ్రీన్ హార్ట్ ఫుల్ నెస్ 2కె రన్ కు విశేష స్పందన






**డిసెంబర్ 14 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** వికసిత్ భారత్ లో భాగంగా ఫిట్ ఇండియా మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ ద్వారా శ్రీ రామచంద్ర మిషన్ రోటరీ క్లబ్ రోటరీ కంటి ఆసుపత్రి మరియు మిడ్ టౌన్ రోటరీ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలో నిర్వహించిన గ్రీన్ హార్ట్ ఫుల్ నెస్ రన్ ను ప్రొద్దుటూరు డిఎస్పి పూతి భావన, మునిసిపల్ కమిషనర్ చింత రవిచంద్ర రెడ్డిలు జెండా ఎగురవేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి భావన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఫారెస్ట్ బై హార్ట్ ఫుల్ నెస్ కార్యక్రమం ద్వారా మొక్కల పెంపకం ప్లాస్టిక్ నిషేధం ద్వారా పర్యావరణ పరిరక్షణ కొరకు సమాజానికి ముఖ్యంగా యువతకు అవగాహన కల్పించడం ద్వారా ఆరోగ్యకర సమాజాన్ని నిర్మించాలని సమున్నత ఆశయం ఆదర్శనీయమని ఈ కార్యక్రమాన్ని చేపట్టిన రామచంద్ర మిషన్ రోటరీ సంస్థలు పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులు సహకరించిన అందరికీ పేరుపేరునా అభినందనలు తెలిపారు. కమిషనర్ రవిచంద్ర రెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తు తరాల మనుగడకు చేపట్టిన ఈ కార్యక్రమం అభినందనీయమని ప్రతి ఒక్కరం మన వంతు కర్తవ్యం గా మొక్కల పెంపకం చేపట్టడమే కాకుండా ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించుటకు ప్రజలలో అవగాహనను పెంచే దిశగా యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. డాక్టర్ వైవీ స్వరూప్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రకృతిని కాపాడడం మనందరి ధర్మమని ధర్మ మార్గంలో భావితరాలకు స్ఫూర్తిదాయకంగా నిలవాలని మనిషి మనిషిగా జీవించడం అలవాటు చేసుకోవాలని ఇటువంటి మంచి కార్యక్రమాలు నిర్వహించడం నేటి సమాజంలో అత్యవసరమని తెలియజేశారు. శ్రీ రామచంద్ర మిషన్ జోనల్ కోఆర్డినేటర్ ఎన్ బాబు రామచంద్ర మాట్లాడుతూ ధ్యానం ద్వారా మనిషి మానసిక వికాసం పొందుతాడని తద్వారా ఉత్తమ లక్షణాలు ఉన్నతమైన భావాలతో సమాజ హితుడుగా మారతాడని పర్యావరణ పరిరక్షణ కొరకు అందరము కలిసికట్టుగా కృషి చేద్దామని తెలిపారు. రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ గజ్జల వెంకటేశ్వర రెడ్డి నశాముక్త వికసిత భారత్ ప్రతిజ్ఞ చేయించారు పురపాలక సంఘం కార్యాలయం నుండి ప్రారంభమైన గ్రీన్ హార్ట్ ఫుల్ నెస్ రన్ శివాలయం వరకు చేరుకుని పుట్టపర్తి సర్కిల్లో మానవహారం ఏర్పడి పర్యావరణ పరిరక్షణ నినాదాలు చేయించారు. కృష్ణాలయం ఆవరణంలో అల్పాహారం అనంతరం 250 జామ, నేరేడు, ఔషధ గుణాలు కలిగిన మొక్కలు ఉచితంగా పంపిణీ చేశారు. సిబిఐటి, వైయస్సార్ ఇంజనీరింగ్ కాలేజీ, పాలిటెక్నిక్ కాలేజ్, శ్రీవిద్య, లేపాక్షి, ఎస్ఆర్ఐటి, వెటర్నరీ, వాగ్దేవి, రాజంపేట అన్నమాచార్య, రాయలసీమ వ్యాయామ కళాశాల ల నుండి 600 పైగా విద్యార్థినీ విద్యార్థులు గ్రీన్ హార్ట్ ఫుల్ నెస్ రన్ లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కోనేటి సుధాకర్ రెడ్డి ఎస్ రవిశంకర్ సత్య ప్రవీణ్ చొప్ప రాజశేఖర్ ఎంఎల్ లక్ష్మీకాంతమ్మ ఎం ఝాన్సీ రాణి రోటరీ క్లబ్ రోటరీ కంటి ఆసుపత్రి మిడ్ టౌన్ రోటరీ క్లబ్ ల సభ్యులు శ్రీ రామచంద్ర మిషన్ వాలంటీర్స్ పుర ప్రముఖులు ప్రొద్దుటూరు వ్యాయామ ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు రాయలసీమ వ్యాయామ కళాశాల ప్రొఫెసర్స్ పంచాయతీరాజ్ శాఖ ఆరోగ్యశాఖ పురపాలక శాఖ పోలీస్ శాఖ ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆనంద ఆదివారం హ్యాపీ సండేకు బాపట్ల సిద్ధం



**బాపట్ల డిసెంబర్ 14 ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి :** బాపట్ల జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ ఐఏఎస్ ఆదేశాలతో, బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ సూచనల మేరకు, బాపట్ల పురపాలక సంఘం కమిషనర్ రఘునాథ రెడ్డి ఆధ్వర్యంలో ఆనంద ఆదివారం హ్యాపీ సండే కార్యక్రమాన్ని సాయంత్రం 23వ వార్డులోని వివేకానంద మునిసిపల్ పార్కు వద్ద విజయవంతంగా నిర్వహించారు. ప్రజల్లో ఆనందం, ఆరోగ్య జాగృతి పెంపొందించాలనే లక్ష్యంతో సంతోషం%-%సందడి, ఆరోగ్యం%-%ఆనందం అనే నినాదంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించగా, పట్టణ ప్రజలు కుటుంబ సభ్యులతో కలిసి పెద్ద సంఖ్యలో హాజరై ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ వినోద కార్యక్రమాలు చిన్నారులు, యువత, మహిళలను విశేషంగా ఆకట్టుకున్నాయి. వారాంతాన్ని కుటుంబ సమేతంగా ఆనందంగా గడపడంతో పాటు సానుకూల, ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవరచుకునేలా ఈ కార్యక్రమం దోహదపడిందని అధికారులు తెలిపారు. ఈ హ్యాపీ సండే కార్యక్రమం బాపట్ల పట్టణం మొత్తం భాగస్వామ్యంతో నిర్వహించబడిందని కమిషనర్ రఘునాథ రెడ్డి పేర్కొన్నారు. ప్రజల్లో ఆరోగ్య జాగృతి, ఉల్లాసం, కుటుంబ సమైక్యత పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో పరిపాల సంఘం డి,ఈ, కృష్ణారెడ్డి డిస్టిక్ సైన్స్ అధికారి సాదిక్ పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# క్రీడల అభివృద్ధికి టీడీపీ నాయకులు కృషి

## పూలచింత గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



**నందవరం డిసెంబర్ 13 (ప్రజా జ్యోతి):** మండలంలో టిడిపి సీనియర్ నాయకులు క్రీడల అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నారు.క్రిస్మస్, నూతన సంవత్సరం సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాలలో క్రీడలను నిర్వహిస్తున్నారు. నాయకుల ప్రోత్సాహం వలన క్రీడాకారులు క్రీడలలో ఉత్సాహంగా పాల్గొంటున్నారు.క్రీడల అభివృద్ధికి నాయకుల సహకరించడం హర్షించదగ్గ విషయమని ప్రజలు,యువత ప్రశంసలు కురిపిస్తున్నారు.కొద్ది రోజుల క్రితం సజీవపురంలో మాధవరావు దేశయ్ భారీ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించారు.అదే విధంగా మండల పరిధి పూలచింత గ్రామంలో క్రిస్మస్ సందర్భంగా పూలచింత గ్రామ సర్పంచ్ టీడీపీ నాయకులు బండే గురుస్వామి ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ ను టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మాధవరావు దేశాయ్,బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈరన్న గౌడ్,సీనియర్,మిల్లు అసోసియేషన్ అధ్యక్షులు నారాయణరెడ్డి క్రికె ట్ టోర్నమెంట్ ప్రారం భించారు. అనంతరం వారు మాట్లాడుతు విద్యతోపాటు క్రీడలు కూడా యువతకు అవసరమన్నారు. క్రీడారంగంలో యువత రానించి దేశ అభివృద్ధికి తోడ్పడాలన్నారు.ఇటీవల జరిగిన మహిళల ప్రపంచకప్ గెలిచి మన జట్టు ప్రపంచ విజేతగా నిలిచిందని,దేశం గర్వించే విధంగా మన సత్తా చాటారని గుర్తుచేశారు.వారిని ఆదర్శంగా యువత దేశ అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. టోర్నమెంటులో గెలిచిన విజేతకు ఫస్ట్ బహుమతి 20వేలు,రెండవ బహుమతి 10వేలు ఇస్తామని తెలిపారు.అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకొని మ్యాచ్ ప్రారంభించారు. క్రీడలకు ప్రాధాన్యతనిస్తూ యువకులను ప్రోత్సహిస్తున్నందుకు క్రీడాకారులు నాయ కులకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గజేంద్ర రెడ్డి,బ్రహ్మానందరెడ్డి,నది కైరవిడి వీరారెడ్డి, మండల టిడిపి కార్యదర్శి లచ్చప్ప, గడ్డంబజారి,నాగలాదీన్నే తిమ్మప్ప, నాగలదిన్నె మునఫ్,మాచాపురం సుధాకర్ రెడ్డి,పెద్దకొత్తిలి రంగన్న,జోహారాపురం నాగేంద్రప్ప,పూలచింత షరీఫ్,బంగారి, రాజు,గంగవరం శాంతిరాజు, సజీపురం హేజ్ ఖేల్,ముగితి బాలరాజు,నందవరం నరసింహులు,మల్లికార్జున, చాకలి వెంకటేష్,తెలుగు ఈరన్న,మోహన్, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు కనీస మౌలిక సౌకర్యాలు కల్పించాలి

### సిపిఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు



**లక్కిరెడ్డిపల్లి డిసెంబర్ 14 ప్రజా జ్యోతి :** లక్కిరెడ్డిపల్లి టౌన్లో 1,4 వార్డుల లో ఆదివారం సిపిఐ బృందం నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు, సిపిఐ మండల కార్యదర్శి కే ఓబులేసు, లు పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు, ఈ సందర్భంగా సిద్దిగాళ్ల శ్రీనివాసులు మాట్లాడుతు పేరు గొప్ప ఊరు దిబ్బ అన్నట్టు పాత నియోజకవర్గ కేంద్రం అయినప్పటికీ అభివృద్ధి ఏమాత్రం జరగలేదని ఇందుకు నిదర్శనం గత 20 సంవత్సరాల క్రితం వేంపల్లి రోడ్డు నుండి ప్రభుత్వ జూనియర్ కళాశాల కడప రోడ్డు వరకు మట్టి తో బైపాస్ రోడ్డు వేశారు, కానీ వర్షానికి పెద్ద పెద్ద గుంతలు లాగా మారి ప్రజలకు తీవ్ర అసౌకర్యంగా ఉన్న బైపాస్ రోడ్డుకు సీసీ రోడ్డుగా మంజూరు చేయాలని, అలాగే లాలా స్ట్రీట్ లో డ్రైనేజీ కాలువలు లేక ఇళ్ళ ముందే మురికి నీరు చేరి తద్వారా దోమల వాలి పిల్లలు పెద్దలు జ్వరాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు, ఇప్పటికైనా అండర్ డ్రైనేజీ వ్యవస్థ, వీధి దీపాలు, సీసీ రోడ్లు ప్రతి ఇంటికి తాగునీటి కుళాయిలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కే ఓబులేసు, తదితరులు పాల్గొన్నారు.

# కలిసికట్టుగా జిల్లా కేంద్రం కోసం పోరాడుదాం

### తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు



**రాజంపేట డిసెంబర్ 14 ప్రజా జ్యోతి :** స్థానిక పార్టీ కార్యాలయం నందు గౌరవ నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీ చమర్తి జగన్ మోహన్ రాజు గారి అధ్యక్షతన మండల పార్టీ అధ్యక్షులు మేడికొండు రవికుమార్ నాయుడు ఆధ్వర్యంలో పార్టీ ముఖ్య నాయకులతో మండల స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేయడమైనది.ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వం రాజంపేటకు తీరని అన్యాయం చేసిందని,చేసిన తప్పులను ఒప్పుకోకుండా వైసీపీ వక్రబుద్ధి ప్రదర్శిస్తున్నారని,కలిసికట్టుగా ఐక్యమత్యంతో జిల్లా కేంద్రాన్ని సాధించుకుందామని పార్టీ నాయకులకు ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జస్టిస్ చంద్రుని గౌరవపూర్వకంగా కలిసిన భారత రాజ్యాంగ అవగాహన వేదిక జింకల వేణుగోపాల్



**గుంతకల్లు డిసెంబర్ 14 (ప్రజా జ్యోతి):** జస్టిస్ కృష్ణ స్వామిచంద్రు భారతదేశానికి చెందిన న్యాయమూర్తి. ఆయన మద్రాస్ హైకోర్టు న్యాయమూర్తిగా పనిచేసి 2013 మార్చి9న పదవీ విరమణ చేశాడు. జస్టిస్ కె.చంద్రు ఆయన రిటైర్మెంట్ తరువాత తన అనుభవాలతో తమిళంలో 'వేజ్ వార్ విత్ లా' అనే పుస్తకాన్ని రచించాడు. జస్టిస్ చంద్రు నిజజీవిత కథ ఆధారంగా 2021లో 'జై భీమ్' ను నిర్మించారు. అనంతపూర్ ఆర్ట్స్ కాలేజ్ డ్రామా నందు జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జస్టిస్ చంద్రు మాట్లాడుతూ రాజ్యాంగం పట్ల అవగాహన లేని కారణంగా రాజ్యాంగానికి ఇప్పుడు ఆపద పొంచి ఉన్నది కనుక అట్టడుగున వర్గాలు, మైనారిటీసు, యువతరం రాజ్యాంగాన్ని అవగాహన పెంచుకొని రాజ్యాంగాన్ని కాపాడితే రాజ్యాంగమే భారత ప్రజలను సురక్షితంగా కాపాడుతుందని "జై భీం" సినిమాలో హీరో పాత్రకు జస్టిస్ చంద్రు ప్రేరణ.జస్టిస్ చంద్రు గారు ఈ రోజు14 న అనంతపురం జిల్లా పర్యటన సందర్భంగా సదస్సు నిర్వహిస్తున్నారు.జస్టిస్ చంద్రు ఉపన్యాసంOn In defense of Indian Constitution

వేదిక : డ్రామా హాల్, ఆర్ట్స్ కాలేజ్, అనంతపురం.రాజ్యాంగ విలువలపై, ప్రజాస్వామిక పద్ధతులపై, పెద్ద ఎత్తున దాడి జరుగుతున్న కాలంలో మనమున్నాం. రాజ్యాంగమిచ్చిన స్వేచ్ఛలను కాపాడుకోవడానికి అందరం గొంతెత్తాల్సిన రోజులు ఇవి అని తెలియజేశారు ఈ సభలో జస్టిస్ చంద్రు ముఖ్య అతిథిగా ప్రధానోపన్యాసం చేస్తారు. జస్టిస్ చంద్రు మద్రాసు హైకోర్టు జడ్జిగా రిటైర్డ్ అయ్యారు. తన హయాంలో 96 వేల కేసులను పరిష్కరించారు. రాజ్యాంగ విలువలకు, మానవీయతకు పెద్దపీట వేశారు. మానవ హక్కుల రక్షణకై నిలబడ్డ న్యాయమూర్తిగా ఆయన ప్రసిద్ధుడు. "జై భీం" సినిమాలో హీరో పాత్రకు ఆయనే ప్రేరణ. ఆయన ఉపన్యాసం ఇప్పుడు ఉన్న యువతకు చాలా అవసరం అని భారత రాజ్యాంగ అవగాహన వేదిక ప్రతినిధి జింకల వేణుగోపాల్ తెలియజేశారు.

# ఎరుకల సేవా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షునిగా గొర్లె సూర్యారావు



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** ఆంధ్ర రాష్ట్ర ఎరుక సేవా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షునిగా గొర్లె సూర్యారావు నియమితులయ్యారు. విశాఖపట్నంలో.జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఈ నియామకాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు పాలపర్తి శ్రీనివాస్ రావు , సీడ్స్ ఇంజనీర్ రాష్ట్ర చైర్మెన్ పాలపర్తి శ్రీనివాస్ చక్రవర్తి , గేదెల లక్ష్మణ రావు , గేదెల సత్తిబాబు సంయుక్తంగా గొర్లె సూర్యారావును ఉపాధ్యక్షునిగా నియామకం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిక్కోలు శ్రీకాకుళం జిల్లా నుండి నన్ను నియమించిన వారందరికీ పేరుపేరున కృతజ్ఞతలు తెలిపారు. ఎరుకుల సేవా సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు.

# అనంతపురం లో జరిగే బైక్ ర్యాలీ నీ విజయవంతం చేయండి




**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు :** ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డి,మరియు రాష్ట్ర విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రణయ్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అనంతపురం జిల్లాలో చేపట్టిన కోటి సంతకాల సేకరణ దిగ్వి జయంగా ముగిసింది. ఈ మహాయజ్ఞంలో భాగస్వాములైన వైఎస్ఆర్సీపీ కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులకు అభినందనలు.సంతకాల పత్రాలతో అనంతపురంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించనున్నారు. అనంతపురంలోని రెండో రోడ్డులో ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం వద్ద నుంచి ఫ్లై ఓవర్, టవర్ క్లాక్, సప్తగిరి సర్కిల్, పాతూరు మీదుగా బుక్కరాయసముద్రంలోని దివంగత డాక్టర్ వైఎస్ఆర్ విగ్రహం వరకు బైక్ ర్యాలీ కొనసాగుతుంది.కావున ఈ కార్యక్రమానికి ఉరవకొండ కూడేరు,బెలుగుప్ప,వజ్రకరూరు,విడపనకళ్ మండలాల నుంచి అన్ని పంచాయతీ ల ప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు మరియు పార్టీశ్రేణులు పెద్ద ఎత్తున బైక్ ర్యాలీలో పాల్గొని విజయవంతం చేయలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్ నాయుడు విలేకరులకు తెలిపారు.

# జిల్లా వ్యాప్తంగా రౌడీషీటర్లకు, నేరచరిత్ర కలిగిన నేరస్థులకు కౌన్సిలింగ్ నిర్వహించిన నెల్లూరు పోలీసు అధికారులు





### – జిల్లా యస్.పి. డా. అజిత వేజెండ్ల

**డిసెంబర్ 15 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి ):** జిల్లాలో నేరనియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా, జిల్లా యస్.పి.ఆదేశాల మేరకు,, నేడు ఆదివారం జిల్లా వ్యాప్తంగా రౌడీషీటర్లకు మరియు నేరచరిత్ర గల నేరస్థులు ఆయా పోలీస్ స్టేషన్ ల పరిధిలో హాజరు కాగా, వారికి కౌన్సిలింగ్ నిర్వహించిన నెల్లూరు పోలీసులు.ప్రజా శాంతికి భంగం కలిగిస్తే సహించేది లేదు. ఎవ్వరిని ఉపేక్షించం.. పద్ధతులు మార్చుకోండి. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి.–జిల్లా యస్.పి. హెచ్చరికలు.మహిళలు, బాలికలపై అత్యాచారాలకు, వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు.జిల్లాలో నేరాలకు పాల్పడే వారిపై ప్రత్యేక దృష్టి సారించి వీటిని అరికట్టే విధంగా ప్రత్యేక చర్యలు చేపట్టారు. ప్రస్తుతం ప్రజలకు పలు హెల్ప్ లైన్ లు అందుబాటులో ఉన్నాయని, రౌడీయిజం చేస్తే నిముషాలలోనే పోలీసుల దృష్టికి చేరుతుందని, అందుకు తగ్గట్టుగానే పోలీసుల ప్రతి చర్యలు కూడా అదే స్థాయిలో ఉంటాయని జిల్లా యస్.పి. గారు హెచ్చరికలు జారీ చేశారు. రౌడీ, కదలికలపై పటిష్ఠ నిఘా. ప్రజా శాంతికి ఏమాత్రం భంగం కలిగిస్తే లు ఓపెన్ చేస్తాం. సమాజంలో ప్రతి ఒక్కరూ చట్టాలకు లోబడి నడుచుకోవాలి .నేరాల నియంత్రణకు కట్టుదిట్టమైన ప్రణాళికలు రూపకల్పన. మారుమూల ప్రాంతాల సైతం కెమెరాలు ఏర్పాటు చేసాము. బీట్లు పటిష్టంగా అమలు పరుస్తున్నాము. నేర ప్రవృత్తికి స్వస్తి పలికి సమాజంలో మంచి పౌరులుగా మెలగాలి. జిల్లాను ప్రశాంత జిల్లాగా ఉంచుతూ, శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యంగా పోలీసుల విధులు. గతంలో నేరాలకు పాల్పడిన ముద్దాయిలపై నిఘా పెంచాము.పోలీసుల మాటలను వినకుండా చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే, ప్రజాశాంతికి భంగం కలిగిస్తే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు. ప్రతి నేరస్తుడిపై పటిష్ఠ నిఘా నిరంతరం ఉంటుంది. నేర ప్రవర్తనను మానుకొని ప్రజలతో సహేతుకంగా మెలుగుతూ ఎవరికీ ఎటుంటి ఇబ్బంది కలిగించకుండా జీవించాలని సూచన. నేరాలకు పాల్పడి జీవితాలను సర్వనాశనం చేసుకోవద్దని హెచ్చరికలు. జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు రౌడీ షీటర్లకు, నేరచరిత్ర గలవారికి, చెడు నడత కలిగిన వ్యక్తులకు సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని కౌన్సెలింగ్ నిర్వహించారు.అనంతరం ప్రస్తుతం వారు జీవి స్తున్న విధానం, జీవనోపాధికి చేస్తున్న వృత్తులపై ఆరా తీశారు. మీ ప్రాంతాలలో ఏదైనా అల్లర్లు, గొడవలు జరిగితే వెంటనే సదరు సమాచారాన్ని డయల్ 112 కి గానీ, దగ్గరలోని పోలీస్ పోలీస్ స్టేషన్ వారి దృష్టికి తీసుకురావాలని ప్రజలకు సూచనలు.

# కోటి సంతకాల సేకరణ ఛలో కడప




**డిసెంబర్ 14 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** మెడికల్ కళాశాలలను ప్రయివేటికరణకు వ్యతిరేకంగా పార్టీ అధ్యక్షులు వై.యస్. జగన్ మోహన్ రెడ్డి కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టడం జరిగింది. అందులో భాగంగా 15/12/25 వ తేదీన అనగా సోమవారం ఉదయం 9:30 గంటలకు కడప వైస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి ర్యాలీగా బయలుదేరి కోటిరెడ్డి సర్కిల్ – ఎన్. టి. ఆర్. సర్కిల్ – సెవెన్ రోడ్స్ సర్కిల్ – హెడ్ పోస్ట్ ఆఫీస్ వద్ద ఉన్న దివంగత నేత వై.యస్. రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద నివాళులు అర్పించి కోటి సంతకాల సేకరణ వాహనంకు జెండా ఊపి వాహనంను తాడేపల్లికి సాగనంపటం జరుగుతుంది కావున ప్రతి నియోజకవర్గం నుండి నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుచున్నాము. సోమవారం ఉదయం 8 గంటలకు ప్రొద్దుటూరు నియోజకవర్గం లోని వై.యస్.ఆర్.సి.పి కుటుంబసభ్యులు అందరూ తమ, తమ వాహనాలతో రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి ఇంటివద్దకు అందరూ రావాలని, అక్కడ వాహనాలకు స్టికర్లు అతికించిన తరువాత అన్ని వాహనాలు ఒకేసారి ర్యాలీగా కడపకు బయలుదేరాలని, కోరడమైనది.

# మదనపల్లెకు ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి

### భద్రతను పర్యవేక్షించిన ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్

### సీఎం కు స్వాగతం పలికిన ఎస్పీ



**రాయచోటి డిసెంబర్ 14 ప్రజా జ్యోతి :** భారత మాజీ ప్రధాని శ్రీ అటల్ బిహారీ వాజ్‌పేయి గారి విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొనేందుకు ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి శ్రీ పుష్కర్ సింగ్ ధామి గారు ఆదివారం మదనపల్లెకు విచ్చేశారు.జిల్లా పోలీస్ యంత్రాంగం తరపున జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ హెలిప్యాడ్ వద్దకు వెళ్లి ముఖ్యమంత్రి గారికి పుష్ప గుచ్ఛం అందించి మర్యాదపూర్వక స్వాగతం పలికారు.ముఖ్యమంత్రి గారి పర్యటన నేపథ్యంలో, ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ స్వయంగా పలు కీలక ప్రాంతాలను పరిశీలించి, పకడ్బందీ భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ముఖ్యమంత్రి పర్యటన ప్రశాంతంగా, విజయవంతంగా ముగిసేలా జిల్లా పోలీసులు కట్టుదిట్టమైన భద్రతను చేపట్టారు.

# కూటమి పాలనలో ఆర్&బీ, పంచాయతీ రాజ్ శాఖలకు పునరుజ్జీవం



**డిసెంబర్ 15 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):** గ్రామీణ రోడ్లకు మహర్దశ పట్టించేలా నిధుల మంజూరుసర్వేపల్లిలో రోడ్ల నిర్మాణానికి రూ.11.45 కోట్లు ముత్తుకూరు మండలం కృష్ణపట్నంలో మీడియాకు వెల్లడించిన శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిఅధ్వానంగా మారిన ముత్తుకూరు - మామిడిపూడి రోడ్డు నిర్మాణానికి రూ.2.16 కోట్లు మంజూరు చేయించాం. 21 కిలోమీటర్ల మేర రూ.11.45 కోట్లతో ఐదు రోడ్ల పనులు చేయబోతున్నాం.అదానీ ఫౌండేషన్ కృష్ణపట్నంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ నిర్వహించడంతో పాటు రూ.5 కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతోంది. రాష్ట్రంలో పంచాయతీ రాజ్ రోడ్ల నిర్మాణానికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రూ.2100 కోట్లు మంజూరు చేశారు.వైసీపీ ఐదేళ్ల పాలనలో అధ్వానంగా మారిన రోడ్లకు కూటమి ప్రభుత్వంలో కొత్త రూపు తెస్తున్నారు. పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బీ శాఖలు పూర్వవైభవం సంతరించుకుంటున్నాయి.

# 'హలో బీసీ - చలో ఢిల్లీ'కు పిలుపు


### దివిటీ పద్మ యాదవ్




**రాయచోటి డిసెంబర్ 14 ప్రజా జ్యోతి :** పార్లమెంట్ శీతాకాల సమావేశాల సందర్భంగా బీసీల ప్రధాన డిమాండ్ల సాధన కోసం జాతీయస్థాయిలో ఉద్యమించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం, బీసీ పెన్షనర్స్ ఉద్యోగ సంఘం అధ్యక్షురాలు దివిటీ పద్మ యాదవ్ పిలుపునిచ్చారు. అన్నమయ్య జిల్లా నుంచి పెద్ద ఎత్తున బీసీలు ఢిల్లీ జంతర్‌మంతర్ వద్ద జరిగే మహా ధర్నాలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. చట్టసభల్లో 50% రిజర్వేషన్లు, మహిళా రిజర్వేషన్లలో బీసీలకు 33% సబ్‌కోటా, ప్రైవేట్ రంగం, న్యాయవ్యవస్థలో రిజర్వేషన్లు, బీసీ కులగణన, ప్రత్యేక బడ్జెట్, క్రిమిలేయర్ రద్దు జాతీయస్థాయిలో బీసీలకు రక్షణ చట్టం తదితర డిమాండ్లపై కేంద్రానికి గళం వినిపించాలని తెలిపారు.

# గాజుల ఖాదర్ భాష గారి తమ్ముడు కుమార్తె నిశ్చితార్థ వేడుకలలో పాల్గొన్న

### టిడిపి యువ నాయకులు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి నిశ్చల్ నాగిరెడ్డి, మౌర్యా రెడ్డి



**రాయచోటి డిసెంబర్ 14 ప్రజా జ్యోతి :** రాయచోటి పట్టణంలోని సుధా కళ్యాణ మండపంలో జరిగిన కుప్పం నియోజకవర్గ పరిశీలకుడు గాజుల ఖాదర్ బాషా తమ్ముడు ఇర్షాద్ భాషా(లేట్) కుమార్తె నిశ్చితార్థ వేడుకలలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసిన నియోజకవర్గ టిడిపి యువ నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి,నిశ్చల్ నాగిరెడ్డి మరియు మిన్నం రెడ్డి మౌర్యా రెడ్డి ఈ కార్యక్రమంలో మండల పట్టణ టిడిపి అధ్యక్షులు మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొని కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రాంగణంలో పండుగ వాతావరణంలో "రైతన్నా...మీకోసం" కార్యక్రమం.



**డిసెంబర్ 15 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి ):** రంగంలోని వ్యవస్థలను పునరుద్ధరిస్తూ రైతాంగ ప్రయోజనాలే పరమావధిగా వ్యవసాయ రంగ బలోపేతానికి చిత్తశుద్ధితో తమ ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పునరుద్ఘాటించారు. ఆదివారం సాయంత్రం ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రాంగణంలో పండుగ వాతావరణంలో "రైతన్నా...మీకోసం" కార్యక్రమాన్ని నిర్వహించారు.తొలుత మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సమక్షంలో ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆరికట్ల జనార్ధన్ నాయుడు, సభ్యులు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల కమిటీ చైర్మన్ లు, సభ్యులు, నీటి సంఘాల చైర్మన్ లు, సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్రస్థాయిలో డైరెక్టర్ పదవులు పొందిన వారిని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ రైతు ప్రస్థానంలో ప్రధాన భాగస్వామ్య వ్యవస్థలైన వ్యవసాయ మార్కెట్ కమిటీలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, సాగునీటి సంఘాలను పునరుద్ధరించి పూర్వ వైభవం తీసుకొస్తున్నామన్నారు. గతంలో నిర్వీర్యమైన ఈ వ్యవస్థలను ప్రజాస్వామ్య బద్ధంగా ప్రక్రియను పూర్తి చేసి రైతులనే సభ్యులుగా నియమించినట్లు చెప్పారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అన్నదాత సుఖీభవ పథకం అమలు చేసి రైతుకు అండగా నిలిచామన్నారు. జిల్లాలో సోమశిల కండలేరు జలాశయాల్లో వరుణ దేవుడి దయవల్ల 150 టి ఎం సి ల వరకు నీరు సమృద్ధిగా ఉందన్నారు. రైతులు విత్తనం నాటే దగ్గర నుంచి పంట అమ్ముకునే వరకు తమ ప్రభుత్వం చేదోడుగా నిలుస్తుందని, ఇది రైతు పక్షపాత ప్రభుత్వమని మంత్రి పేర్కొన్నారు. సోమశిల హై లెవెల్ పనులను కూడా మొదలుపెట్టి మర్రిపాడు మండలానికి నీళ్లు ఇవ్వాలన్నదే తమ లక్ష్యంగా మంత్రి చెప్పారు. వ్యవసాయ మార్కెట్ కమిటీలను బలోపేతం చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ కమిటీని అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక కార్యాచరణ తయారు చేయమని అధికారులు ఆదేశించినట్లు మంత్రి చెప్పారు. ఎరువులను, విత్తనాలను ఇబ్బంది లేకుండా సరఫరా చేస్తున్నట్లు వివరించారు. రైతులకు అన్ని విధాలా తోడుగా ఉంటూ వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడమే ప్రధాన లక్ష్యంగా తమ ప్రభుత్వం దృఢ సంకల్పంతో పని చేస్తుందని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార శాఖ అధికారి గుర్రప్ప, మార్కెటింగ్ శాఖ ఏడి అనిత, వ్యవసాయ శాఖ ఏడి నర్సోజిరావు, ఆర్డీవో పావని, స్థానిక ప్రజా ప్రతినిధులు, రైతు సంఘాల నాయకులు, పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమాన్ని సమ్మిళితం చేసుకుంటూ గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి తమ ప్రభుత్వం దృఢ సంకల్పంతో పని చేస్తుందన్న రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



**డిసెంబర్ 15 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):** ఆదివారం ఉదయం సంగం మండలం మాక్తాపురం గ్రామంలో రూ. 63 లక్షలతో నూతనంగా నిర్మించిన సిమెంట్ రోడ్లను మంత్రి ప్రారంభించారు. అలాగే రూ. 32 లక్షలతో గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి శిలాఫలకం ఆవిష్కరించి భూమి పూజ చేశారు.గ్రామానికి విచ్చేసిన మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి గారికి గ్రామ ప్రజలు, నాయకులు ఘన స్వాగతం పలికారు.గ్రామస్తుల కోరిక మేరకు గ్రామంలోని శివాలయాన్ని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సందర్శించారు. శివాలయ నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు సహకారం అందించాలని గ్రామస్తులు మంత్రిని కోరగా, దేవాదాయ శాఖ అధికారులను పంపించి అంచనాలు తయారు చేయించి ఆలయ నిర్మాణాన్ని పూర్తి చేయిస్తామని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చెప్పారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ తమ ప్రభుత్వం అధికారం చేపట్టిన ఈ 18 నెలల కాలంలో అభివృద్ధిని పట్టాలెక్కిస్తూ కోట్లాది రూపాయలతో గ్రామాల్లో మౌలిక వసతులకు ఖర్చు చేస్తున్నట్లు చెప్పారు. మక్కా పురం గ్రామంలో ఈ ఒక్క రోజే అభివృద్ధి పనులు చేపట్టినట్లు చెప్పారు. ఈ ఒక్క గ్రామంలోనే ప్రతి నెలా 209మందికి రూ. 1.33 కోట్లు సామాజిక పింఛన్లు చెల్లిస్తున్నట్లు చెప్పారు. ఆటో డ్రైవర్ల సేవలో పథకం కింద 11మందికి రూ. 15వేలు చొప్పున చెల్లించినట్లు చెప్పారు. తల్లికి వందనం పథకం కింద 182 మందికి 27.30 లక్షలు జమ చేశామన్నారు. అన్నదాత సుఖీభవ పథకం కింద 66 లక్షల రూపాయలను రైతుల ఖాతాలో జమ చేసినట్లు చెప్పారు. ఒక్క సంగం మండలంలోనే 143 వివిధ పనులకు 12.96 కోట్ల రూపాయలను మంజూరు చేసినట్లు చెప్పారు. పెద్ద ఎత్తున రహదారుల నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు ప్రత్యేకంగా మంత్రి ఆనం ధన్యవాదాలు తెలిపారు. అలాగే సంగం మండలంలో విలేజ్ హెల్త్ క్లినిక్ ల భవన నిర్మాణాలకు రూ. 2.72 కోట్లు మంజూరైనట్లు మంత్రి ప్రకటించారు. త్వరలోనే టెండర్లు పూర్తిచేసి పనులు మొదలు పెడతామని చెప్పారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉన్నప్పటికీ గ్రామాలకు ఏం కావాలో అన్నీ తెలుసుకుని ఆయా ప్రాంతాలను కోట్లాది రూపాయలు వెచ్చించి సమగ్రంగా అభివృద్ధి చేస్తున్నట్లు మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చెప్పారు

**పీఎం సూర్యఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకోండి : మంత్రి ఆనం**

విద్యుత్ పొదుపుతో పాటు ఆదాయాన్ని సమకూర్చే అనేక ప్రయోజనాలు ఉన్న ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకాన్ని గ్రామీణ ప్రాంత ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని మంత్రి ఆనం పిలుపునిచ్చారు. ఈ పథకం ద్వారా సోలార్ విద్యుత్ ను ప్రజలకు చేరువ చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యంగా ఆయన చెప్పారు. ఈ పథకం ద్వారా ఎస్సీ ఎస్టీలకు పూర్తి ఉచితంగా సోలార్ విద్యుత్ కనెక్షన్లు అందిస్తున్నట్లు చెప్పారు. బీసీలకు కూడా కేంద్ర ప్రభుత్వ సబ్సిడీతో పాటు 20వేలు రూపాయలు సబ్సిడీ అందించాలని సీఎం చంద్రబాబు నిర్ణయించినట్లు చెప్పారు. ఆత్మకూరు నియోజకవర్గానికి పదివేల కనెక్షన్లు మంజూరు అయినట్లు చెప్పారు. ఈ గొప్ప అవకాశాన్ని ప్రజలందరూ అవగాహన చేసుకొని సద్వినియోగం చేసుకోవాలని ఆనం పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో పావని, పంచాయతీరాజ్ ఈఈ సుబ్బరాజు, తాసిల్దార్ సోమ్లా నాయక్, స్థానిక నాయకులు చెన్నూరు మోహన్ రెడ్డి, సునీల్ రెడ్డి, కేశవ చౌదరి, గిరి నాయుడు, రవీంద్రారెడ్డి, శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.


# వాజ్‌పేయి స్ఫూర్తితో మోదీ పాలన బాపట్లలో విగ్రహ ఆవిష్కరణకు ఏర్పాట్లు





**బాపట్ల డిసెంబర్ 14 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** భారత రాజకీయాల్లో సుస్థిర పాలనకు అటల్ బిహారీ వాజ్‌పేయి బాట వేసిన ఆశయాలను ప్రధాని నరేంద్ర మోదీ సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్తున్నారని మాజీ ఎమ్మెల్సీ, భారతీయ జనతా పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యులు అన్నం సతీష్ ప్రభాకర్ అన్నారు. దేశ అభివృద్ధి, జాతీయ గౌరవం, అంతర్జాతీయ గుర్తింపు వంటి అంశాల్లో నేడు భారత్ బలమైన స్థానంలో నిలవడానికి మోదీ నాయకత్వమే కారణమని పేర్కొన్నారు. బాపట్లలో ఏర్పాటు చేయనున్న అటల్ బిహారీ వాజ్‌పేయి విగ్రహం ప్రజలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని ఆయన తెలిపారు. అటల్%-%మోదీ సుపరిపాలన యాత్రలో భాగంగా ఈ నెల 16న బాపట్లకు యాత్ర బస్సు చేరుకుంటుందని, అదే రోజు అటల్ శత జయంతి ఉత్సవాల సందర్భంగా బాపట్ల ఇంజినీరింగ్ కళాశాల సమీపంలోని వై జంక్షన్ వద్ద విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర స్థాయి నేతలు, ప్రజాప్రతినిధులు హాజరుకానున్నారని తెలిపారు. రాష్ట్ర మంత్రులు సత్య కుమార్, గొట్టిపాటి రవి, అనగాని సత్యప్రసాద్, బాపట్ల పార్లమెంట్ సభ్యుడు తెన్నేటి కృష్ణ ప్రసాద్, ఎమ్మెల్సీ పోతుల సునీతతో పాటు జిల్లాలోని పలువురు ఎమ్మెల్యేలు పాల్గొననున్నట్లు చెప్పారు. నియోజకవర్గంలోని కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అలాగే ఈ నెల 25న రాష్ట్ర రాజధాని అమరావతిలో అటల్ బిహారీ వాజ్‌పేయి విగ్రహాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆవిష్కరించనున్నారని తెలిపారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు బంగారు బాబు, మాజీ జిల్లా అధ్యక్షుడు లక్ష్మీ నారాయణ, జాతీయ ఐటీ సెల్ కన్వీనర్ ఇస్క సునీల్, బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, జనసేన బాపట్ల సమన్వయకర్త నామన వెంకట శివ నారాయణ, కొండారెడ్డి అనిల్ బాబు, మోహన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణపట్నం ఆలయాల చైర్మన్ గా మామిడాల శ్రీనివాసులు



**డిసెంబర్ 15 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి ):** ముత్తుకూరు మండలం కృష్ణపట్నంలో శ్రీ కామాక్షి సమేత శ్రీ సిద్ధేశ్వర స్వామి ఆలయం, శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానాల చైర్మన్ గా మామిడాలతో పాటు పాలకమండలితో ప్రమాణస్వీకారం చేయించిన సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డినూతన పాలకమండలికి శుభాకాంక్షలు తెలియజేసి అభినందించిన సోమిరెడ్డికృష్ణపట్నం ఆలయాల అభివృద్ధి విషయంలో మేం మొదటి నుంచి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాం.వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో భూసేకరణ జరిపినప్పుడు పోరాడి ఎకరాకు రూ.3 లక్షలుగా ఉన్న పరిహారాన్ని రూ.7 లక్షల నుంచి రూ.7.75 లక్షల వరకు పెరిగేలా కృషి చేశాం. ఈ ఆలయాలతో పాటు గ్రామానికి ఎంతో ప్రయోజనం చేకూరుంది.అప్పట్లో కృష్ణపట్నం ఆలయాలకు సంబంధించిన 500 ఎకరాలకు కూడా రూ.3 లక్షలు కాకుండా రూ.7.50 లక్షల చొప్పున వచ్చిందిరూ.23 కోట్ల దేవస్థాన డిపాజిట్లను కామన్ గుడ్ ఫండ్ కింద అప్పట్లో ప్రభుత్వం తీసుకునే ప్రయత్నం చేయగా ప్రత్యేక కృషితో వెనక్కి తెచ్చుకున్నాం. ప్రస్తుతం కృష్ణపట్నం ఆలయాలకు రూ.60 కోట్లకు పైగా బ్యాంకు డిపాజిట్లు, 53 కిలోల బంగారం డిపాజిట్ ఉంది. ప్రస్తుతం ఆలయాల అభివృద్ధికి సంబంధించి రూ.2.50 కోట్లతో ఐదు పనులకు టెండర్లు పిలిచారు.ముత్తుకూరులో ప్రభుత్వ భూమిని కేటాయించి కృష్ణపట్నం ఆలయాల తరఫున కళ్యాణ మండపం నిర్మించే ప్రయత్నంలో ఉన్నాం అంకితభావంతో పనిచేసే మామిడాల శ్రీనివాసులుతో పాటు పాలకమండలి ఆధ్వర్యంలో మరింత అభివృద్ధి జరగాలని, భక్తులకు మెరుగైన సేవలు అందాలని కోరుకుంటున్నా.

# కొండ కింద వారి పల్లె తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలి





## సిపిఐ( ఎంఎల్) లిబరేషన్ పార్టీ అన్నమయ్య జిల్లా కార్యదర్శి మావులూరి విశ్వనాథ్

**రాయచోటి డిసెంబర్ 14 ప్రజా జ్యోతి :** కొండ కింద వారి పల్లి తాగునీటి సమస్యను పరిష్కారం చేయాలని సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ప్రజలతో కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా సిపిఐ(ఎంఎల్ )లిబరేషన్ పార్టీ అన్నమయ్య జిల్లా కార్యదర్శి మావులూరి విశ్వనాథ్ మాట్లాడుతూ మండల పరిధిలోని మాధవరం గ్రామం కొండ కింద వారి పల్లెలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని వెంటనే సమస్యను పరిష్కారం చేయాలని ఆయన డిమాండ్ చేశారు కొండ కింద వారి పల్లెలో సింగల్ ఫేస్ మోటర్ చెడిపోయి 15 నెలలు అవుతున్న అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు స్థానిక ప్రజలు అధికార పార్టీ నాయకులకు అలాగే అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా మొరపెట్టుకున్న పట్టించుకోవడంలేదని స్థానిక ప్రజలు వాపోయారని ఆయన తెలిపారు కనీసం ఉన్న సింగల్ ఫేస్ మోటర్ రిపేరు చేయలేని అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు స్థానికులు ఉదయం లేవగానే ఖాళీ బిందెలతో వ్యవసాయ బోర్ల వద్ద పడికాపులు కాస్తూ చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆయన తెలిపారు అదేవిధంగా దారి సమస్య అలాగే ఉందన్నారు 30 కుటుంబాలు ఉన్న ప్రజలు ప్రతిరోజు తాగునీటి కోసం నానా అవస్థలు పడుతున్నారని అలాగే వ్యవసాయ బోర్ల వద్దకు వ్యవసాయ బావుల వద్దకు పోయి నీళ్లు తెచ్చుకుంటూ జీవనం సాగిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు మాధవరం పంచాయతీ అధికారులకు ఇవి పట్టవా అని వారిని విమర్శించారు. 15 నెలలుగా తాగునీటి కోసం 30 కుటుంబాల వారు పడుతున్న ఇబ్బందులు అధికారులకు అధికార పార్టీ నాయకులు ఏమాత్రం పట్టలేదని ఆయన అన్నారు ఇప్పటికైనా అధికారులకు ఏమాత్రం ప్రజల పైన చిత్త శుద్ధి ఉంటే తక్షణమే కొండ కింద వారి పల్లి ప్రజలకు తాగిన సమస్యను పరిష్కరించి దారి సమాసం కూడా పరిష్కారం చేయాలని ఆయన వారికి హితువు పలకారు లేని పక్షంలో సిపిఐ(ఎంఎల్ )లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యాలన్నీ ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఐ( ఎంఎల్) లిబరేషన్ నాయకులు పెద్దన్న మల్లికార్జున బాదిత ప్రజలు పాల్గొన్నారు.

# ఆత్మకూరులో పండుగ వాతావరణంలో “రైతన్నా...మీకోసం”










**ఆత్మకూరు, డిసెంబర్ 14 ప్రజా జ్యోతి ప్రతినిధి :** వ్యవసాయ రంగంలోని వ్యవస్థలను పునరుద్ధరిస్తూ రైతాంగ ప్రయోజనాలే పరమావధిగా వ్యవసాయ రంగ బలోపేతానికి చిత్తశుద్ధితో తమ ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పునరుద్ఘాటించారు. ఆదివారం సాయంత్రం ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రాంగణంలో పండుగ వాతావరణంలో “రైతన్నా.. .మీకోసం” కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సమక్షంలో ఆత్మకూరు వ్యవ సాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆరికట్ల జనార్ధన్ నాయుడు, సభ్యులు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల కమిటీ చైర్మన్ లు, సభ్యులు, నీటి సంఘాల చైర్మన్ లు, సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్రస్థాయిలో డైరెక్టర్ పదవులు పొందిన వారిని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ రైతు ప్రస్థానంలో ప్రధాన భాగస్వామ్య వ్యవస్థలైన వ్యవసాయ మార్కెట్ కమిటీలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, సాగునీటి సంఘాలను పునరుద్ధరించి పూర్వ వైభవం తీసుకొస్తున్నా మన్నారు. గతంలో నిర్వీర్యమైన ఈ వ్యవస్థలను ప్రజాస్వామ్య బద్ధంగా ప్రక్రియను పూర్తి చేసి రైతులనే సభ్యులుగా నియమించినట్లు చెప్పారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అన్నదాత సుఖీభవ పథకం అమలు చేసి రైతుకు అండగా నిలిచామన్నారు. జిలాలో సోమశిల కండలేరు జలాశయాల్లో వరుణ దేవుడి దయవల్ల 150 టి ఎం సి ల వరకు నీరు సమృద్ధిగా ఉందన్నారు. రైతులు విత్తనం నాటే దగ్గర నుంచి పంట అమ్ముకునే వరకు తమ ప్రభుత్వం చేదోడుగా నిలుస్తుందని, ఇది రైతు పక్షపాత ప్రభుత్వమని మంత్రి పేర్కొన్నారు. సోమశిల హై లెవెల్ పనులను కూడా మొదలుపెట్టి మర్రిపాడు మండలానికి నీళ్లు ఇవ్వాలన్నదే తమ లక్ష్యంగా మంత్రి చెప్పారు. వ్యవసాయ మార్కెట్ కమిటీలను బలోపేతం చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ కమిటీని అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక కార్యాచరణ తయారు చేయమని అధికారులు ఆదేశించినట్లు మంత్రి చెప్పారు. ఎరువులను, విత్తనాలను ఇబ్బంది లేకుండా సరఫరా చేస్తున్నట్లు వివరించారు. రైతులకు అన్ని విధాలా తోడుగా ఉంటూ వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడమే ప్రధాన లక్ష్యంగా తమ ప్రభుత్వం దృఢ సంకల్పంతో పని చేస్తుందని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి స్పష్టం చేశారు. సహకార శాఖ అధికారి గుర్రప్ప, మార్కెటింగ్ శాఖ ఏడి అనిత, వ్యవ సాయ శాఖ ఏడి నర్సోజిరావు, ఆర్డీవో పావని, స్థానిక ప్రజా ప్రతినిధులు, రైతు సంఘాలనాయకులు, రైతులు పాల్గొన్నారు.

# సోమ్ అజైబ్ కృప ఆశ్రమ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహారక్త దాన శిబిరం..






**కళ్యాణదుర్గం ప్రతినిధి మంజునాథ డిసెంబర్:15( ప్రజా జ్యోతి ) :** రాధాస్వామి ఆశ్రమంలో...ఈ రోజు గుద్దెళ్ల గ్రామంలో...రాధాస్వామి సత్సంగ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలోదుర్గం చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో సోమ్ అజైబ్ కృప ఆశ్రమ్ చారిటబుల్ ట్రస్ట్ వారి సహకారంతో మహా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.రాధాస్వామి భక్తులు తమ అమూల్యమైన రక్తాన్ని దానం చేయడం జరిగింది.ఈ కార్యక్ర´మంలో పళ్ళ మొక్కలు,పూల మొక్కలు మరియు నీడనిచ్చు మొక్కలను ఇళ్ళ ముందు మరియు పొలం గట్లలో,అలాగే రహదారులకు ఇరువైపులా నాటడానికి భక్తాదులకి ఇవ్వడం జరిగింది.ఈ మహా రక్తదాన శిబిరాన్ని సంత్ సద్గురు బాబా రామ్ సింగ్ జీ మహారాజ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా బాబాజీ మాట్లాడుతూ.. .ఆధ్యాత్మిక సేవలతోపాటు ఇలా సామాజిక సేవా కార్యక్రమాలను కూడా నిర్వహించడం శుభపరిణామం అని బాబాజీ తెలియజేశారు...లయన్:కంబాల తిమ్మారెడ్డివ్యవస్థాపక అధ్యక్షులు(దుర్గం చారిటబుల్ ట్రస్ట్-కళ్యాణదుర్గం)పాటిల్ ఉదయ్ కుమార్ రెడ్డివ్యవస్థాపక కార్యదర్శి(దుర్గం చారిటబుల్ ట్రస్ట్-కళ్యాణదుర్గం)జస్వంత్ కుమార్వ్యవస్థాపక కోశాధికారి(దుర్గం చారిటబుల్ ట్రస్ట్-కళ్యాణదుర్గం)నిఖిల్ (ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థ వైద్యులు) అందరూ కలిసి విజయవంతం చేశారు.

## మంత్రి సత్యకుమార్ యాదవ్ ఈనెల 14, 15 తేదీల్లో నెల్లూరు జిల్లాలో పర్యటన జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల

**నెల్లూరు, డిసెంబర్ 15 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి ):** రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమం, వైద్య విద్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఈనెల 14, 15 తేదీల్లో నెల్లూరు జిల్లాలో పర్యటించనున్నట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 14 (ఆదివారం) రాత్రి 8.00 గంటలకు తిరుపతి నుండి కారులో బయలుదేరి రాత్రి 10.00 గంటలకు నెల్లూరుకు చేరుకుని రాత్రి బస చేస్తారని తెలిపారు. 15 వ తేది(సోమవారం) ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు నెల్లూరు నగరంలోని హరినాథపురం, ముత్తుకూరు రోడ్ జంక్షన్ వద్ద నిర్వహించే “అటల్ మోడీ సుపరిపాలన యాత్ర” కార్యక్రమంలో మంత్రి పాల్గొంటారని పేర్కొన్నారు. అనంతరం మధ్యాహ్నం 2.00 గంటలకు నెల్లూరు నుండి కారులో బయలుదేరి సాయంత్రం 4.00 గంటలకు ఒంగోలుకు చేరుకుంటారని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## లక్ష్మమ్మ దేవి ఆలయ నిర్మాణానికి లక్ష విరాళం





**నందవరం, డిసెంబర్ 14 (ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని ముగతి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ లక్ష్మమ్మ దేవి దేవాలయం నిర్మాణానికి గ్రామానికి చెందిన భీమ్ రెడ్డి కుమారుడు రంగారెడ్డి ఒక లక్ష రూపాయలు విరాళాన్ని ఆదివారం గ్రామ పెద్దలకు అందజేశారు. ఈ సందర్భంగా దాత రంగారెడ్డి మాట్లాడుతూ అమ్మవారి ఆలయ నిర్మాణంలో నా సహకారం ఉండడం ఆనందంగా ఉందని తెలిపారు. నిర్మాణంలో ఉన్న సుంకలమ్మ దేవి ఆలయ నిర్మాణానికి కూడా రెండు లక్షలు రూపాయలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తదితరులు ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీ జాంబవంత నగర్ నందు సిఐటియు అఖిలభారత మహాసభల విరాళాల సేకరణ

### కార్మికులకు అండ సిఐటియు జెండా




**బద్వేల్ డిసెంబర్ 14 (ప్రజా జ్యోతి న్యూస్) :** ఆదివారం నాడు స్థానిక 2వ వార్డ్, శ్రీ జాంబవంతనగర్ నందు డిసెంబర్ 31 తేదీ నుంచి జనవరి 4 తేదీ వరకు విశాఖపట్నంలో జరిగే సిఐటియు 18వ జాతీయ మహాసభలు జయప్రదంకై సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సిఐటియు)పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి విరాళాలు సేకరించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కె. నాగేంద్రబాబు మాట్లాడుతూ 2025 డిసెంబర్ 31 తేదీ నుంచి 2026 జనవరి 4 వరకు జాతీయ మహాసభలు విశాఖపట్నంలో జరగనున్నాయని,ఈ మహాసభలకు దేశ వ్యాప్తంగా 2 వేల మంది కార్మిక ప్రతినిధులు,10 దేశాల నుంచి కార్మిక సంఘాల నాయకులు హాజరు కానున్నారన్నారన్నారు. జనవరి 4 తేదీన లక్ష మందితో బహిరంగ సభ జరగనుందని తెలిపారు. డిసెంబర్ 27 నుంచి జనవరి 2 తేదీ వరకు సాంస్కృతిక ఉత్సవాలు జరగనున్నాయని తెలిపారు. సాంస్కృతిక ఉత్సవాలకు ప్రముఖ సినీ నటులు ప్రకాష్ రాజ్,సుద్దాల అశోక్ తేజ, సింగర్ మంగ్లీ మరి కొంతమంది సిని ప్రముఖులు హాజరు కానున్నారని తెలిపారు. బద్వేలు పట్టణంలో ఉన్న అన్ని వర్గాల కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జనవరి 4 తేదీన జరగనున్న బహిరంగ సభను, సాంస్కతిక ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. మహాసభల్లో కార్మికులను బానిసలుగా చేసే లేబర్ కోడ్లు రద్దు కోసం, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలనీ, కనీస వేతనం నెలకు రూ.26,000/-లు ఇవ్వాలనీ, స్కీం వర్కర్లను, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్, డైలీవేజ్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలనీ,బిల్డింగ్ సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలనీ, బిల్డింగ్ కార్మికుల పెండింగ్ క్లైమ్ లను పరిష్కరించాలని, హమాలీ, ఆటో, ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్ తదితర అసంఘటిత రంగ కార్మికులందరికీ సంక్షేమ పథకాలు అమలు చేయాలనీ, విద్యా, వైద్యం ప్రభుత్వ రంగంలో కొనసాగించాలనీ, కనీస పెన్షన్ నెలకు రూ.9 వేలు ఇవ్వాలనీ, ఓపిఎస్‌ను అమలు చెయ్యాలనీ, విద్యుత్ సవరణ చట్టాన్ని రద్దు చెయ్యాలనీ మహాసభల్లో తీర్మానం చేయనున్నట్లు తెలిపారు. మహాసభల విజయవంతం కొరకు అన్ని వర్గాల ప్రజలు,కార్మికులు సహాయ సహకారాలు అందించి జయప్రదం చేయాలని కోరారు.
ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కమిటీ సభ్యులు దియ్యాలహరి, కాలువ శివకుమార్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని, డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు షేక్ మస్తాన్ షరీఫ్, ఉపాధ్యక్షులు పత్తూరు యువరాజు, మున్సిపల్ యూనియన్ ఉపాధ్యక్షులు గంటా శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఫిర్యాదుల పరిష్కారానికి నేడు పి.జి.ఆర్.ఎస్



**బాపట్ల డిసెంబర్ 14 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి):** ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ( పి జి ఆర్ ఎస్) కార్యక్రమం నేడు జిల్లా కలెక్టరేట్‌లో జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్‌కుమార్ ఐఏఎస్ తెలిపారు. ఉదయం 9 నుంచి 10 గంటల వరకు అర్జీలపై జిల్లా స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించనున్నట్లు, అనంతరం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తామని తెలిపారు. జిల్లా కలెక్టరేట్‌తో పాటు అన్ని రెవెన్యూ డివిజన్లు, మండల తహశీల్దార్ కార్యాలయాల్లోనూ అర్జీలు స్వీకరిస్తారని పేర్కొన్నారు. అర్జీదారులు 1100 నంబర్ లేదా మీకోసం ఏపీ డాట్ ఇన్ ద్వారా సమాచారం తెలుసుకోవచ్చన్నారు.

# శ్రీ గాయత్రీ ఇన్ఫ్రా వారి నూతన వెంచర్ బ్రోచర్ ఆవిష్కరణ..!!!






## బ్రోచర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న అంకేం..!

**జి.కొండూరు:( డిసెంబర్ 14, ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు):** మండల కేంద్రమైన జి.కొండూరు గ్రామ శివారు రహిత హెూటల్ సమీపాన ప్రముఖ సంస్థ శ్రీ గాయత్రీ ఇన్ఫ్రా వారి నూతన వెంచర్ పొదరిల్లు గ్రాండ్ బ్రోచర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం లో జి. కొండూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు మైలవరం నియోజకవర్గం రైతు ప్రధాన కార్యదర్శి అంకేం సురేష్, సతీమణి రాష్ట్ర ఇరిగేషన్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అంకెం ఇందిరా ప్రియదర్శిని లు పాల్గొన్నారు.ఈ సందర్భంగానే అంకెం సురేష్ దంపతులు,శ్రీ గాయత్రీ ఇన్ఫ్రా వారికి శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. అనంతరం శ్రీ గాయత్రీ ఇన్ఫ్రా వారు అంకెం సురేష్ దంపతులను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమం లో మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు పజ్జురు.వెంకటేశ్వరావు(బుల్లి), తదితరులు పాల్గొన్నారు.

## రండి..! కదలిరండి..! కలిసి రండి..!

### పత్తికొండ నియోజకవర్గం నుండి భారీ ఎత్తునలిగల మెత్తి మెడికల్ కాలేజీ పై ఉద్యమించండి..

### మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ



**పత్తికొండ డిసెంబర్ 14 (ప్రజా జ్యోతి) :** కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పి.పి.పి విధానం రద్దు చేయాలని కర్నూలు జిల్లా వ్యాప్తంగా సేకరించిన కోటి సంతకాల బాక్స్ లను వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంకు పంపించే క్రమంలో కర్నూలులో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహిం చబడు తోంది.మన ప్రియతమ నాయకుడు డా. వై.ఎస్ .జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైఎస్ఆర్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎస్వీ మోహన్ రెడ్డి అధ్యక్షతన జరిగే ఈ కార్యక్రమానికి పత్తికొండ నియోజకవర్గం నుండి భారీ ఎత్తున హాజరుకావాలని మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ కోరారు. కర్నూల్ వైయస్సార్, సర్కిల్ నుండి రాజవిహార్ సర్కిల్ వరకు ర్యాలీ ఏర్పాటు చేయడం జరిగింది. 15-12-2025,ఉదయం 10 గంటల కు,స్థలం: ఎస్ టి బి సి గ్రౌండ్, కర్నూలు,ఈ కార్యక్రమంలో పత్తికొండ నియోజకవర్గం లోని ఐదు మండలాల వైఎస్ఆర్సిపి రాష్ట్ర కమిటీ నాయకులు,జిల్లా కమిటీ నాయకులు ,నియోజక వర్గ నాయకులు, మండల కన్వీనర్లు, జడ్పిటిసిలు, ఎంపీపీలు, సర్పంచులు,ఎంపిటిసిలు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, మండల కమిటీ నాయకులు,పార్టీ కార్యకర్తలు, పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పత్తికొండ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ ,కోరారు.

## మున్సిపల్ చైర్మన్ టి. గౌతమి కి రుద్రంపల్లి కార్యకర్తలు సన్మానం...



**కళ్యాణదుర్గం ప్రతినిధి మంజునాథ డిసెంబర్ :15( ప్రజా జ్యోతి ) :** కళ్యాణదుర్గం నియోజకవర్గం మున్సిపల్ చైర్మన్టీ. గౌతమి సోమశేఖర్ ను కలసిన కుందుర్పి మండలం ఏనుములదొడ్డి పంచాయతీ రుద్రంపల్లి గ్రామం తెలుగుదేశం పార్టీ కార్య కర్తలు మర్యాద పూర్వకంగా వారికి పూలమాల వేసి అభినందనలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమం లో బోయ పెద్ద ఓబులేషప్ప, మహాలింగప్ప, బోయ ఈశ్వరప్ప సన్నప్ప, బోయ గోవిందప్ప లింగప్ప, తలారి రామరాజు, కన్నెపల్లి నింగప్ప, గుడితో సన్నప్ప గారి పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీతారామ మెడికల్ సెంటర్ ప్రథమ చికిత్సా కేంద్రం ప్రారంభోత్సవం



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:** పొందూరు మండల కేంద్రంలో కేవీఆర్ సినిమా దియేటర్ ప్రక్కన నూతనంగా శ్రీ సీతారామ మెడికల్ సెంటర్ మరియు ప్రథమ చికిత్సా కేంద్రం ఆదివారం నాడు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. డాక్టర్ పప్పల సౌజన్య ఏం.ఎస్ ( ఓబీసీ ) స్త్రీ ప్రసూతి వైద్య నిపుణులు ,లైఫ్ రే హాస్పిటల్ శ్రీకాకుళం వారు ప్రతీ ఆదివారం వైద్య సేవలు అందించనున్నారు. డాక్టర్ పైడి ఉమామహేశ్వర రావు ( బీడీఎస్ ) దంత వైద్య నిపుణులు , ఆబోతుల రాజశేఖర్ ( ఎం.ఎస్ ఆర్థో ), డాక్టర్ కిరణ్ కుమార్ ( ఎం.డి ) , చర్మవ్యాధి ( ఆర్. ఎం.పి ) ప్రతీ రోజూ అందుబాటులో ఉంటారని హాస్పిటల్ యాజమాన్యం తెలిపారు. వీటితో పాటు ప్రతీ రోజూ మెడికల్ ప్రాక్టీస్ నర్స్ ఆబోతుల రామచంద్ర నాయుడు ,చందక ఆస్తి నాయుడు అందుబాటులో ఉంటారన్నారు. మెడిషన్ డోర్ డెలివరీ చేయబడునని ఈ అవకాశాన్ని ప్రతీ ఒక్కరూ వినియోగించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మురళీ , వైద్య ,హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.


## ఆంజనేయ స్వామి కార్తీక జాతరలో పాల్గొన్న మండల పార్టీ అధ్యక్షులు పాలబండ్ల శ్రీరాములు..



**కళ్యాణదుర్గం ప్రతినిధి మంజునాథ డిసెంబర్:15( ప్రజా జ్యోతి ) :** ఈరోజుబ్రహ్మ సముద్రం మండలం చెలిమేపల్లి గ్రామకళ్యాణదుర్గం శాసనసభ్యులు సురేంద్ర అన్న ఆదే శాల మేరకుశ్రీ ఆంజనేయ స్వామి కార్తిక జాతర సందర్భంగా గ్రామస్తుల ఆహ్వానం మేరకు బ్రహ్మసముద్రం మండల కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు చెలిమేపల్లి గ్రామంలో జాతర విచ్చేసి అనంతరం శ్రీ ఆంజనేయస్వామి స్వామి వారిని దర్శిం చుకున్నారు ఈ కార్యక్రమం లోఎక్స్ మార్కెట్ చైర్మన్ విరుపాక్షి రెడ్డి, క్లస్టర్ టు ఇంచార్జ్ నాగరాజు, గ్రామ కమిటీ అధ్యక్షు లు రాజు, డీలర్ నరసింహ, బూత్ కన్వీనర్ హనుమేష్, అని మేటర్ అంజి, పరమేష్, శాం తన్న, శంకరప్ప, బాబు, ఆంజనేయులు, తిప్పేస్వామి, మంజు, రఘు తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## టిడిపి సోషల్ మీడియా ద్వారా అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు తెలియజేయాలి

### ఎమ్మెల్యే సత్య ప్రభ



**కాకినాడ జిల్లా డిసెంబర్ 14( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్) :** ప్రత్తిపాడు నియోజకవర్గంలోని టిడిపి పార్టీ సోషల్ మీడియా సభ్యులు అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు తెలిసేలా సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేస్తూ వేగం పెంచాలని ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ అన్నారు. ఆదివారం పెదశంకర్లపూడి పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ సోషల్ మీడియా సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి సోషల్ మీడియా సభ్యులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరువయ్యేందుకు సోషల్ మీడియా శ్రేణులు కృషి చేయాలన్నారు. చేస్తున్న మంచి పనులు సోషల్ మీడియా ద్వారా ప్రజలకు చేరవేసే విషయంలో వెనకబడుతున్నామని అన్నారు. దివంగత నేత వరుపుల రాజా సోషల్ మీడియా అకౌంట్లు విశేష ఆదరణతో లక్షల మంది అభిమానులు పార్టీ శ్రేణులు ఉండేవారని దురదృష్టవశాస్తూ రాజా పేరు మీద ఉన్న సోషల్ మీడియా అకౌంట్లో హ్యాక్ అయ్యాయని వాటిని తిరిగి పునరుద్ధరించేందుకు ఎన్ని ప్రయత్నాలు చేసినా విఫలమయ్యాయి అన్నారు. నియోజకవర్గంలోని సోషల్ మీడియా శ్రేణులు పూర్తిగా యాక్టీవ్ అవ్వాలని ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు ప్రతి ఇంటికి చేరేలా కీలక పాత్ర పోషించాలని కోరారు. పార్టీపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని సమన్వయంతో ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిహెచ్సి అభివృద్ధి కమిటీ వర్కింగ్ చైర్మన్ వెలుగులు నాని, సోషల్ మీడియా మండల అధ్యక్షులు పోల్నాటి భగవాన్, గురునాథ్, పెండ్యాల శివ శంకర్, ముప్పన బోయిన ఏసుబాబు, పల్ల ప్రసాద్, లొ0డ నాని, అమరాధి వెంకటరమణ, జనపరెడ్డి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు

## కంబదూరు సి అండ్ ఐ జి మిషన్ చర్చ్ నందు ఘనంగా స్త్రీల క్రిస్మస్ వేడుకలు..



**కంబదూరు డిసెంబర్: 14 (ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,:** కంబదూరు మండల కేంద్రంలోని సి అండ్ ఐ జి మిషన్ చర్చ్ నందు స్త్రీల క్రిస్మ స్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకకు ముఖ్య ప్రసంగికులుగా దైవ జనురాలు కేతురా రాణి హాజరై బైబిల్ సందేశాన్ని వినిపిం చారు. అనంతరం వితంతువు, ఒంటరి స్త్రీలకు, దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి నాయకులు మాజీ సర్పంచ్ గాజుల శ్రీరాములు, ఎర్రి స్వామి, గ్రామ కమిటీ అధ్యక్షులు గాజుల మారుతి, ఆవుల తిప్పే స్వామి, హనుమంత రాయుడు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బాగేపల్లిరాజా, హాజరయ్యారు. వీరికి సి అండ్ ఐ జి మిషన్ చర్చ్ సంఘ సభ్యులు కలిసి దుశాల్వాల తో, పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ వై యేసు రత్నం, జాయింట్ సెక్రెటరీ ఎస్ ఆంటోనీ, ట్రెజరర్ ఎం దేవకుమార్, జాయింట్ సెక్రెటరీ తేజ,డెక్కన్, మత్తయ్య, డేవిడ్ హనోకు, తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం కార్యకర్తకు ఆర్థిక సహాయం

### ఇటీవల పాముకాటుకు మరణించిన హన్సిక్ తల్లి తండ్రులనూ పరామర్శించిన టీడీపీ అధ్యక్షులు అశోక్





**వేలేరుపాడు: 14 డిసెంబర్వేలేరుపాడు:ప్రజా జ్యోతి రిపోర్టర్ (శివరామ్) :** వేలేరుపాడు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మండలంలో జరిగిన వేరు వేరు ఘటనలకు సంబంధించి ఆ పార్టీ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం చేయడం జరిగింది. వేలేరుపాడు సంత బజారుకి చెందిన నకరికంటి సురేష్ ఇటీవల అకస్మాత్తుగా మరణించడం జరిగింది, ఈసందర్భం గా కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి ఆర్థిక సహాయం చేయడం జరిగింది,ఈ సందర్భంగా మండల అధ్యక్షులు అశోక్ మాట్లాడుతూ సురేష్ పార్టీ లో చురుకైన వ్యక్తి అని, అటువంటి వ్యక్తిని కోల్పోవడం చాలా బాధాకరమైన విషయం అని పేర్కొన్నారు, అలానే పాముకాటుకు చనిపోయిన రామవరం గ్రామానికి చెందిన హన్సిక్ తల్లి దండ్రులను కూడా పరామర్శించి వారికి కూడా టీడీపీ పార్టీ తరపున ఆర్థిక సహయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వేలేరుపాడు తెలుగుదేశం మండల ఉపాధ్యక్షులు కురిమెళ్ళ సుధాకర్, నూపా శ్రీరాములు, కరుటూరి రాధాకృష్ణ, కోటిపల్లి ముత్యాలరావు, కుకునూరు సత్తిబాబు, శివ నాగరాజు, నాగరాజు,సలీం,చాపర్ల శ్రీను,చిన్నా రావు, విజయ్, అనిల్, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు ఓలేటి అనిల్, సిపిఐ మండల కార్యదర్శి బాడిస రాము, ఎండి మునీర్,సన్నేపల్లి సాయిబాబు, బంధం అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ గడ్డ.. గులాబీ అడ్డా..

**పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌పై అభిమానం చాటిన గిరిజనులు**

**ఆసిఫాబాద్, ఖానాపూర్, బోథ్ నియోజకవర్గాల్లోని గ్రామాల్లో కారు జోరు**

**మేజర్ పంచాయతీల్లో బీఆర్ఎస్‌మద్దతిచ్చిన వారికే పట్టం**

**ఆసిఫాబాద్ జిల్లాలో 40, ఇచ్చోడ మండలంలోని 15 జీపీల్లో విజయం**

**మంచిర్యాల :** 'బీఆర్ఎస్ సర్కారు.. మావ నాటే.. మావ రాజ్.. అన్న గిరిజనుల కలను సాకారం చేసింది. వందలాది గూడేలు, తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చి అడవిబిడ్డలను అధికారానికి దగ్గర చేసింది. గుక్కెడు నీళ్ల కోసం అల్లాడిని మారుమూల గ్రామాల దాహార్తిని 'మిషన్ భగీరథ'తో తీర్చింది. మెరుగైన విద్య, వైద్యాన్ని చేరువ చేసింది. పల్లెలను ప్రగతి పథంలో నడిపించి నంబర్‌వన్‌గా నిలిపింది. పోడు భూములకు పట్టాలిచ్చి రైతు బంధు ద్వారా సాయమందించింది.'.. ఇలా గిరి పుత్రుల కోసం లెక్కకు మించి పథకాలు అమలు చేయగా, వారంతా ఈ పంచాయతీ ఎన్నికల్లో గులాబీ పార్టీకి జై కొట్టి తమ అభిమానాన్ని చాటుకున్నారు. తొలి విడుత జరిగిన పోరులో అనేకచోట్ల పట్టం కట్టారు. ఆసిఫాబాద్, బోథ్, ఖానాపూర్ నియోజకవర్గాల్లోని అనేక గ్రామ పంచాయతీల్లో బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకొని కారు జోరును అడ్డుకోలేరని నిరూపించారు.




### బీఆర్ఎస్‌కు జనాదరణ.. కాంగ్రెస్‌పై వ్యతిరేకత

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల్లో బీఆర్ఎస్ పార్టీని ప్రజలు ఆదరించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే బొజ్జు ప్రచారం చేసిన గ్రామాల్లోనూ ఆ పార్టీ మద్దతిచ్చిన అభ్యర్థులు గెలవలేకపోయారు. పైపెచ్చు గ్రామాల్లో ప్రచారానికి వెళ్లిన ఎమ్మెల్యేను ఎక్కడికక్కడ ప్రజలు నిలదీసి తమ వ్యతిరేకతను తెలియజేశారు. గడిచిన వారం, పది రోజుల్లోనే దాదాపు నాలుగు గ్రామాల్లో ప్రజలు ఎమ్మెల్యే బొజ్జును నిలదీసిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. అధికార కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఛీత్కరించుకుంటున్నారన్న దానికి ఈ వీడియోలు నిదర్శనంగా నిలిచాయి. ఖానాపూర్ నియోజకవర్గంలో ప్రధాన కేంద్రమైన ఉట్నూర్ మేజర్ గ్రామ పంచాయతీలోనూ కాంగ్రెస్ పార్టీ ఓటమి చవిచూసింది. ఉట్నూర్ పక్కనే ఉన్న లక్కారం పంచాయతీలో బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి విజయం సాధించారు. ఇక మరో మేజర్ గ్రామపంచాయతీ ఇంద్రవెల్లిలో అధికార పార్టీ బలపరిచిన అభ్యర్థి కాకుండా ఇండిపెండెంట్ అభ్యర్థి గెలుపొందారు. ఇక్కడ స్వయంగా ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు ప్రచారం చేసినా ఫలితం లేకుండా పోయింది. పలు గిరిజన గ్రామాల్లోనూ హస్తం పార్టీ మద్దతుదారులు ఓటమిపాలయ్యారు. మంచిర్యాల జిల్లా ఖానాపూర్ నియోజకవర్గం జన్నారం మండలంలోనూ బీఆర్ఎస్.. అధికార పార్టీకి గట్టిపోటీ ఇచ్చింది. ఈ మండలంలో 11 స్థానాల్లో కాంగ్రెస్ గెలిస్తే, 9 స్థానాల్లో బీఆర్ఎస్ మద్దతుదారులు జయకేతనం ఎగురవేశారు. నిర్మల్ జిల్లా పరిధిలోకి వచ్చే కడెం, ఖానాపూర్ , దస్తురాబాద్, పెంబి మండలాల్లోనూ బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులు అధికార పార్టీకి గట్టిపోటీ ఇచ్చారు. ఈ మండలాల్లో 19 చోట్ల బీఆర్ఎస్ అభ్యర్థులు గెలుపొందడం, మేజర్ పంచాయతీలను దక్కించుకోవడం చర్చనీయాంశంగా మారింది.

### ఆసిఫాబాద్ గులాబీదే..

ఆసిఫాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ స్పష్టమైన ఆధిక్యం దక్కించుకున్నది. లింగాపూర్, సిర్పూర్ యూ, జైనూర్, వాంకిడి, కెరిమెరి మండలాల్లో మొత్తం 109 స్థానాల్లో ఎన్నికలు జరిగితే 40 స్థానాల్లో బీఆర్ఎస్ మద్దతిచ్చిన అభ్యర్థులను గెలిపించారు. 33 స్థానాల్లో ఇండిపెండెంట్‌లు గెలిచారు. 31 సర్పంచ్ స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలిస్తే, 5 స్థానాలతో బీజేపీ సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఆసిఫాబాద్ నియోజకవర్గంలో ఉండి ఆదిలాబాద్ జిల్లా పరిధిలోకి వచ్చే నార్నూర్ మండలంలో 16 జీపీలను బీఆర్ఎస్ అభ్యర్థులు కైవసం చేసుకోగా, ఏడుచోట్ల కాంగ్రెస్ అభ్యర్థులు గెలిచారు. గాదిగూడ మండంలో 14 చోట్ల బీఆర్ఎస్ గెలిచింది. ఆదివాసీలు, గిరిజనులు అధికంగా ఉండే ఈ మండలాల్లో బీఆర్ఎస్ సత్తా చాటింది. ఇక బీఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రాతినిధ్యం వహిస్తున్న బోథ్ నియోజకవర్గంలోని ఇచ్చోడ మండలంలోని 15 గ్రామపంచాయతీల్లో బీఆర్ఎస్ మద్దతు ఇచ్చిన అభ్యర్థులు గెలుపొందారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో నలుగురు కాంగ్రెస్, నలుగురు బీజేపీ ఎమ్మెల్యేలు ఉన్నప్పటికీ.. ఇద్దరు ఎమ్మెల్యేలున్న బీఆర్ఎస్ స్పష్టమైన ఆధిక్యాన్ని ప్రదర్శించింది. రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షంగా జనాల విశ్వాసాన్ని చూరగొన్న పార్టీలో పల్లెపోరులో సత్తా చాటింది. అధికార పార్టీకి గట్టిపోటీ ఇస్తూ తొలి విడుతలో 120 సర్పంచ్ స్థానాలను కైవసం చేసుకున్నది. గెలిచిన ఇండిపెండెంట్ అభ్యర్థుల్లో బీఆర్ఎస్ మద్దతుతో గెలిచిన వారిని కలుపుకుంటే అధికార పార్టీకి తీసిపోకుండా స్థానాలు వస్తున్నాయి. ఇది ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణుల్లో జోష్ నింపింది. తొలి విడుత పంచాయతీ ఎన్నికల్లో సత్తా చాటిన గులాబీ సైనికులు, డిసెంబర్ 14వ తేదీన నిర్వహించే రెండో విడుత ఎన్నికల్లో రెట్టించిన ఉత్సాహంతో కదం తొక్కేందుకు సిద్ధం అవుతున్నారు

# ఓటమి.. నైరాశ్యం

**ఆదిలాబాద్:** ఇటీవల ఇంద్రవెల్లిలో ఓ వార్డు సభ్యుడిగా పోటీ చేసిన యువ సామాజిక కార్యకర్త ఓటమిపాలయ్యాడు. తన అంచనాల ప్రకారం గెలు పు ఖాయమనుకున్నాడు. అనుకున్న దొకటైతే.. అ య్యింది మరొకటి అన్నట్లు పరాజయం తలుపుతట్టింది. ఎందుకిలా జరిగిందని లెక్కలు వేశాడు. ఎక్కడ ఓట్లు చేజారాయనే సమీకరణలు తీశాడు. ఒకవేళ ఆ ఓట్లు పడి ఉంటే తన గెలుపు ఖాయమని అనుకున్నాడు. తనకు వారు ఓటు వేయలేదని నిర్ధారించుకున్నాడు. విషయాన్ని జీర్ణించుకోలేకపోయా డు. నా ఓటమికి నువ్వే కారణమంటూ నేరుగా వేలెత్తి చూపాడు. మొదటి విడత పంచాయతీ ఫలితాలు వెలువడిన తర్వాత ఇంద్రవెల్లిలో జరిగిన ఈ ఘట న ఇప్పుడు అంతటా చర్చనీయాంశంగా మారింది. ప్రజలు ఔరా అనుకునే పరిస్థితి తలెత్తింది. ఓటమి చెందిన చోటే గెలుపును వెతుక్కోవాలంటారు.. ఇది ఏ రంగానికైనా వర్తిస్తుందని పెద్దలు చెబుతుంటారు. రాజకీయాల్లోకి వచ్చిన యువత తొలిసారి పరాజయం చవిచూస్తే ఓర్పు ప్రదర్శించాలి తప్ప నిరాశకు గురికావద్దు. విజయం దిశగా మరో ప్రయత్నం చేయాలి. అంతేకానీ ఇతరులను నిందించడం సరికాదు. ఇంద్రవెల్లిలో జరిగిన ఘట న ఓటర్లను విస్తుపోయేలా చేసింది. ఆ వార్డులో ఓ సామాజికవర్గం వారు అధిక సంఖ్యలో ఉండటం, గెలిచిన వ్యక్తి అదే సామాజికవర్గానికి చెందిన వారు కావడంతో ఓటమి చెందిన అతడికి సందేహాలు తలెత్తాయి. ఆ సామాజికవర్గం వ్యక్తులు తనకు ఓటు వేయలేదని అనుమానించాడు. ఇంకేముంది ఆ వర్గానికి చెందిన పెద్దను ఫోన్‌లో దూషించాడు. ఈ పరిణామాన్ని ఊహించని ఆ పెద్ద తన అనుచరులతో కలిసి శనివారం మార్కెట్ బంద్ చేయించి



నిరసన తెలిపారు. జిల్లాలో ప్రస్తుతం ఇది హాట్‌టాపిక్‌గా మారింది. ఓడిపోతే ఇలా అంటారా అనే ప్రశ్న తలెత్తుతోంది.

### ఇంకెన్నెన్నో ..

మొదటి విడత పంచాయతీ ఎన్నికలు పూర్తయ్యా యి. ఫలితాలు వచ్చాయి. సర్పంచ్‌లు ఎవరనేది తేలిపోయింది. ఉప సర్పంచ్‌ల ఎన్నిక కూడా జరి గిపోయింది. పార్టీల బలాబలాలు స్పష్టమయ్యా యి. ఓటమి చెందిన వారు మాత్రం తాము ఖర్చు చేసిన డబ్బులకు సంబంధించి లెక్కలు కడుతున్నారు. ఎక్కడెక్కడైతే డబ్బులు పంచారో ఆ ఓట్లు పడ్డా యా లేదా అనే సమీకరణాలు వేసుకుంటున్నారు. కొంతమంది ఈ ఎన్నికల ద్వారా ఆర్థికంగా చతికిలపడ్డారు. అయినప్పటికీ పలువురు ఓర్పు ప్రదర్శిస్తున్నారు. మరికొందరు మాత్రం దీన్ని జీర్ణించుకోలేకపోతున్నారు. ఈ రోజు రెండో విడత, ఈనెల 17న మూడో విడత ఎన్నికలు జరుగనున్నాయి. ఈ నేపథ్యంలో ఇలాంటి చిత్రవిచిత్రాలు ఇంకెన్ని చోటు చేసుకుంటాయో చూడాల్సిందే.

# ఖమ్మం రూరల్‌లో రికార్డు స్థాయి పోలింగ్ నమోదు

**ఖమ్మం రూరల్ :** ఖమ్మం రూరల్ మండలంలో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో గతంలో ఎన్నడూ లేని విధంగా రికార్డు స్థాయిలో పోలింగ్ నమోదు అయింది. ఖమ్మం జిల్లావ్యాప్తంగా 6 మండలాలలో కలిపి 85.95% పోలింగ్ నమోదు కాగా అత్యంత రికార్డు స్థాయిలో ఖమ్మం రూరల్ మండలంలో 91.3 % ఓట్లు నమోదై చరిత్ర సృష్టించినట్లయింది. మండలంలో మొత్తం ఓటర్లు 33 వేల ఎనిమిది వందల యాభై ఒక్క మంది కాగా వారిలో 30 వేల ఎనిమిది వందల 16 మంది ఓటు హక్కు వినియోగించుకున్నట్లు జిల్లా పంచాయతీ అధికారి ప్రకటించారు. మధ్యాహ్నం ఒంటిగంట లోపు క్యూ లైన్ లో ఉన్న ఓటర్లను ఓటు హక్కు వినియోగించుకునేందుకు అనుమతించామని, ఉదయం ఏడు గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు 19 పంచాయతీల సర్పంచుల అభ్యర్థులకు 184 వార్డు నియోజకవర్గం ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయననారు. ఖమ్మం రూరల్ ఏసీబీ తిరుపతిరెడ్డి, డిసిపి అడ్మిన్ విజయబాబు, ఏఆర్ ఏసిపి నర్సయ్య, పోలీసు సిబ్బంది అధికారులతో కలిసి ఆయా గ్రామాల్లో బందోబస్తు చర్యలు చేపట్టారు.



## అడుగడుగున గుంతల మయం..
## కంకర రోడ్డుపై ప్రయాణం అయోమయం



**నార్నూర్ :** ఆదిలాబాద్ జిల్లా గాదిగూడ మండలం మారేగావ్ నుంచి కొలమ గ్రామానికి వెళ్లే బీటీ రోడ్డు కంకర తేలి అడుగు అడుగున గుంతల మయంగా మారింది. హీరాపూర్, పర్సవాడ, తోయాగూడా, కొలామ, బుద్ధ గూడా గ్రామాలకు రాకపోకలు సాగించే ప్రయాణికులతో పాటు వాహనదారులు అవస్థలు పడుతున్నారు. రోడ్డుపై కంకర తేలి ఉండడంతో వాహనాలు మరమ్మతులకు గురి అవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అత్యవసర సమయంలో ఈ రోడ్డు గుండా వెళ్లాలంటే ప్రయాణం నరకంగా ఉంటుందని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకునే నాధుడే కరువయ్యారని వాపోతున్నారు. వాహనాలు జారిపడి ప్రమాదాలకు గురైన సంఘటనలు ఎన్నో ఉన్నాయని ఆరోపించారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.

## ఆ పంచాయతీలు.. చాలా హాట్ గురూ!



**కై లాస్‌నగర్:** జిల్లాలోని పెన్‌గంగ పరీవాహక ప్రాంతంతో పాటు పలు మండల కేంద్రాలు, పట్టణాన్ని ఆనుకుని ఉన్న గ్రామాల్లో సర్పంచ్ ఎన్నికలు ఖరీదైనవిగా మారాయి. ఈ ఎన్నికల్లో విజయం సాధిస్తే రాజకీయ పలుకబడితో ఇసుక, రియల్ దందాలను శాసించే అధికారం వస్తోందనే భావనతో పలువురు బరిలోకి దిగారు. రూ. లక్షల్లో అక్రమ ఆదాయం సమకూరే అవకాశముండటంతో సర్పంచ్, వార్డుమెంబర్లుగా తమ అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు సిద్ధమయ్యారు. ఎలాగైనా గెలవాలనే ఉద్దేశంతో ఖర్చుకు ఏ మాత్రం వెనుకాడటం లేదు. పదవీ ద క్కితే ఐదేళ్ల పాటు తిరుగుండదు. ఆదాయానికి కొదవుండదు. ఈ క్రమంలో ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు ఖర్చుకు ఏమాత్రం వెనుకాడడం లేదు. రూ.లక్షలు గుమ్మరిస్తున్నారు. మద్యాన్ని గ్రామాల్లో ఏరులుగా పారిస్తున్నారు. పోటాపోటీగా కుల సంఘాలతో ఒప్పందాలు, యువకులకు దావత్‌లు, ఇంటింటా డబ్బు, మద్యం పంపిణీ చేస్తూ పోల్ మేనేజ్‌మెంట్ పకడ్బందీగా చేపడుతున్నారు.

### అక్రమ దందాలతో ఆదాయం..

పెన్‌గంగ నది పరీవాహకంలోని భీంపూర్, బేల, జైనథ్, భోరజ్ మండలాల్లోని పలు గ్రామాల్లో ఇసు క దందా యథేచ్ఛగా సాగుతోంది. ఆయా గ్రామాల్లో పేరుకుపోయిన ఇసుక నిల్వలకు వీడీసీల ఆధ్వర్యంలో వేలం నిర్వహిస్తున్నారు. ఇసుక లభ్యత ప్ర కారం ఒక్కో గ్రామంలోని నిల్వలకు రూ.60 లక్షల నుంచి రూ.కోటి వరకు వేలం ద్వారా అప్పగిస్తున్నారు. ఈ వ్యవహారంలో సర్పంచ్‌ల పాత్రనే కీల కం. రాజకీయ పలుకుబడి ఉండటంతో తమ అక్రమ దందాకు అడ్డు రాకుండా ఉండేందుకు గా ను ఆయా గ్రామాల సర్పంచ్‌లకు ఇసుక నిల్వలను దక్కించుకున్న వారు రూ.లక్షల్లో ముట్టజెబుతున్నారు. ఇది బహిరంగ రహస్యమే కావడంతో ఇసు క నిల్వలు కలిగిన గ్రామాల్లో సర్పంచ్ ఎన్నికలు ఆసక్తి కలిగిస్తున్నాయి. అలాగే రియల్ ఎస్టేట్ దందా అధికంగా సాగే మావల, బేల, నేరడిగొండ, బోథ్, ఆదిలాబాద్ రూరల్ వంటి మండలాల్లోని పలు గ్రామాల్లోనూ సర్పంచ్ పదవుల కోసం తీవ్ర పోటీ నెలకొంది. కొత్తగా వెంచర్లు, లేఅవుట్‌లను ఏర్పాటు చేయాలంటే సర్పంచ్ అనుమతి తీసుకోక తప్పదు. ఇందుకోసం లేఅవుట్లలోని ప్లాట్ల సంఖ్య, విక్రయ ధర ఆధారంగా వారికి డబ్బులు ఇవ్వాల్సి ఉంటుంది. దీంతో ఆయా ప్రాంతాల్లోని గ్రామాల్లో ఎన్నికలు ఖరీదుగా మారాయి.

### ఖర్చుకు వెనుకాడని వైనం ..

అక్రమ దందాలతో ఆదాయం వచ్చే ఆయా గ్రామాల్లో సర్పంచ్ పదవిని ఎలాగైనా సొంతం చేసుకో వాలని పలువురు ఆరాటపడుతున్నారు. గతంలో ఈ దందాలో ఆరితేరిన వారు రిజర్వేషన్ కలిసివచ్చి న చోట సర్పంచ్ బరిలో ఉండగా.. అనుకూలించని చోట ఉప సర్పంచ్ పదవీనైనా దక్కించుకుని చక్రం తిప్పాలని భావిస్తున్నారు. ఈ క్రమంలో కొందరు వార్డుమెంబర్లుగా బరిలోకి దిగారు. సర్పంచ్ పదవి కోసం రూ.10 లక్షల నుంచి రూ.25లక్షల వరకు ఖ ర్చు చేస్తుండగా.. వార్డుమెంబర్ స్థానం కోసం రూ.5లక్షల నుంచి రూ.10లక్షల వరకు వెచ్చిస్తున్నారంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. అభ్యర్థుల ఎన్నికల ఖర్చులు చూసి ఆయా గ్రామస్తులే ఆశ్చర్య పోతుండడం గమనార్హం.

## రెండో విడతలో ఎన్నికలు ప్రశాంతం..
## పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీహర్ష

**పెద్దపల్లి:** పెద్దపల్లి జిల్లాలో గత మొదటి విడతతో పోల్చుకుంటే రెండో విడతలో ఓటింగ్ శాతం పెరుగిందని, ఎన్నికలు ప్రశాంతంగా ముగుస్తున్నాయని పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం బస్సు నగర్ గ్రామపంచాయతీ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పోలింగ్ కేంద్రాన్ని ఆయన ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పెద్దపల్లి జిల్లాలో మొత్తం 263 గ్రామపంచాయతీలు ఉన్నాయని వాటి పరిధిలో ఎన్నికల నిర్వహణకు మూడో విడతలుగా ఎన్నికలను నిర్వహిస్తున్నామన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహించుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. ఉదయం నుంచి క్రమంగా పోలింగ్ శాతం పెరుగుతూ వస్తుందని తమ స్వయంగా ధర్మారం మండలంలో పాలకుర్తి మండలంలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించినట్లు ఆయన వివరించారు. తొలి ఏడ్తా ఎన్నికల్లో ఎవరైనా పళ్ళు సమస్యలకు సంబంధించి తిరిగి ఆ సమస్యలు రెండో విడతలో వెదురు కాకుండా చర్యలు చేపట్టినమన్నారు. ఎన్నికల ప్రక్రియ పూర్తి కాగానే రెండు గంటల నుంచి కౌంటింగ్ ప్రక్రియ మొదలవుతుందని, జరిగిన పోలింగ్ కు అనుగుణంగా కౌంటింగ్ కు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.





## దుమ్మురేపుతున్న పెద్దిరెడ్డి సాంగ్.. నాగదుర్గ ఒక్క పాటకు తీసుకునే రెమ్యునరేషన్ ఎంతంటే..


ప్రస్తుతం తెలంగాణ ఫోక్ సాంగ్స్ సోషల్ మీడియాను ఏలేస్తున్నాయి. ఇప్పుడు యూట్యూబ్ లో తెగ ట్రెండ్ అవుతున్న పాటలలో పేరుగల్ల పెద్దిరెడ్డి ఒకటి. ఫోక్ డ్యాన్సర్ నాగదుర్గ నటించిన ఈ పాట ఇప్పుడు నెట్టింట దూసుకుపోతుంది. బుల్లెట్టు బండి ఫేమ్ బండి లక్ష్మణ్ రాసిన ఈ పాట ఇప్పుడు అందరిని ఆకట్టుకుంటుంది. ఓ తండ్రిపై కూతురు చూపించే ప్రేమను నేపథ్యంగా అద్భుతంగా లిరిక్స్ రాశారు బుల్లెట్ బండి ఫేం లక్ష్మణ్. ఇప్పుడు ఈ పాట మిలియన్ వ్యూస్ తో దుమ్మురేపుతంది. ఈపాటను మమత రమేశ్ పాడగా.. మదన్ కే మ్యూజిక్ అందించారు. పచ్చని పోలాల మధ్యలో అందమైన ప్రకృతితో ఈ పాటను మరింత అందంగా తెరకెక్కించారు. ఇందులో నాగదుర్గ లుక్స్, డ్యాన్స్ చూసి నెటిజన్స్ ఫిదా అవుతున్నారు. ఇదెలా ఉంటే.. ప్రస్తుతం యూట్యూబ్ సెన్సేషన్ నాగదుర్గ గురించి తెలుసుకోవడానికి నెటిజన్స్ తెగ సెర్చ్ చేస్తున్నారు. గతంలో ఓ యూట్యూబ్ ఛానల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో నాగదుర్గ ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. కూచిపూడితో తన నృత్య ప్రస్థానం ప్రారంభించి, ఆ తర్వాత జానపద డ్యాన్సర్ గా మారిన నాగదుర్గ ఇప్పుడు హీరోయిన్ గా మారింది. నాగదుర్గ మాట్లాడుతూ%ొ% పాటల ఎంపికలో లిరిక్స్, మ్యూజిక్‌కు ప్రాధాన్యత ఇస్తానని, కుటుంబ సభ్యుల సలహాలు కూడా తీసుకుంటానని వెల్లడించారు. నాలుగు సంవత్సరాల తన ప్రయాణంలో సుమారు 300 పాటలు చేశానని, ప్రతి పాటకు ప్రత్యేకత చూపించడానికి కాస్ట్యూమ్స్, హెయిర్ స్టైల్, డాన్స్‌లో వైవిధ్యాన్ని ప్రదర్శిస్తానని వివరించారు. విమర్శలను పట్టించుకోకుండా, సానుకూల వ్యక్తులతోనే తన సర్కిల్‌ను పరిమితం చేసుకుంటానని నాగదుర్గ తెలిపారు. తాను చేయనన్న కొన్ని పాటలు పెద్ద హిట్ అయ్యాయని, అలాగే తాను చేసిన పాటల విజయానికి ప్రధాన కారణం పాటలోని లిరిక్స్, మ్యూజిక్ అని, తన నృత్యం దానికి అదనపు బలంగా మాత్రమే ఉంటుందని అన్నారు. రెమ్యూనరేషన్ విషయంలో కూడా తన కెరీర్ మొదట్లో తీసుకున్న దానికి ఇప్పుడు తేడా ఉందని, తన బ్రాండ్ వాల్యూ పెరిగిందని అన్నారు. కొత్త ఛానెల్స్ అయినా, పాట నచ్చితే రెమ్యూనరేషన్ తగ్గించుకోవడానికి కూడా సిద్ధంగా ఉంటానని నాగదుర్గ పేర్కొన్నారు. సాయి పల్లవితో పోల్చడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.



## ఎన్నాకెన్నాళ్లకు.. ఫైనల్‌గా అయలాన్ తెలుగు రిలీజ్‌పై క్లారిటీ

కోలీవుడ్ స్టార్ హీరో శివకార్తికేయన్, రకుల్ ప్రీత్ సింగ్ కాంబినేషన్‌లో తెరకెక్కిన చిత్రం అయలాన్ ఆర్ రవికుమార్ డైరెక్షన్‌లో తెరకెక్కిన ఈ మూవీ తమిళనాడులో పొంగళ్ కానుకగా జనవరి 12న విడుదలై మంచి టాక్ తెచ్చుకుంది. అయలాన్ తెలుగు వెర్షన్ ను కూడా అదే తేదీన (జనవరి 26న) తెలుగు రాష్ట్రాల్లో గ్రాండ్‌గా విడుదల చేయాల్సి ఉండగా.. పలు కారణాల వల్ల థియేటర్ల నుంచి తొలగించారు. కాగా తమిళ్ వెర్షన్ ఫిబ్రవరి 9 సన్ నెక్ట్స్‌లోకి వచ్చేసింది. అయితే తెలుగు వెర్షన్ ఎప్పుడు వస్తుందనే దానిపై ఇప్పటివరకు ఎలాంటి అప్‌డేట్ రాలేదు. అయితే తెలుగులో కూడా మేకర్స్ విడుదలకు ప్లాన్ చేసినప్పటికీ వర్కవుట్ కాలేదు. కానీ మేకర్స్ అప్పటినుంచి థియేటర్ రిలీజ్ అప్‌డేట్ లేదా ఓటీటీ రిలీజ్‌పై కూడా ఎలాంటి వార్త షేర్ చేయలేదు. తీవ్ర నిరాశలో ఉన్న తెలుగు మూవీ లవర్స్ కు ఫైనల్‌గా మేకర్స్ అదిరిపోయే వార్త అందించారు. అయలాన్ డైరెక్టుగా టీవీలో సందడి చేయనుంది. డిసెంబర్ 21న మధ్యాహ్నం 3 గంటలకు ప్రీమియర్ కానుంది. అయితే తెలుగు ఓటీటీ వెర్షన్ రిలీజ్‌కు సంబంధించి మాత్రం ఎలాంటి అప్‌డేట్ ఇవ్వలేదు మేకర్స్. అయలాన్ 2 కూడా తెరకెక్కించనున్నట్టు కేజేఆర్ స్టూడియోస్, ఫాంటోమ్‌ఎఫ్ఎక్స్ స్టూడియో ఇప్పటికే సంయుక్తంగా ప్రకటన కూడా చేశాయి. సీక్వెల్ కోసం ప్రత్యేకించి రూ.50 కోట్లు కేవలం వీఎఫ్ఎక్స్, సీజీఐ పనుల కోసమే ఖర్చుపెట్టబోతున్నట్టు కూడా ప్రకటించారు మేకర్స్. ఈ మూవీకి మ్యూజిక్ సెన్సేషన్, ఆస్కార్ విన్నర్ ఏఆర్ రెహమాన్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందించాడు.

## సీనియర్ హీరోలలో వెంకటేష్‌దే హవా.. సంక్రాంతి తర్వాత సందడే సందడి



విక్టరీ వెంకటేష్ కెరీర్‌లో 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమా ఓ మైలురాయిగా నిలిచింది. అనీల్ రావిపూడి దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం ఏకంగా రూ.300 కోట్ల క్లబ్‌లోకి అడుగుపెట్టి ఇండస్ట్రీని ఆశ్చర్యపరిచింది. అప్పటివరకు 100 కోట్ల క్లబ్‌ను కూడా టచ్ చేయని వెంకీ, ఒక్కసారిగా ఇంత భారీ విజయం సాధించడంతో ఆయన స్టార్‌డమ్ ఒక్కసారిగా రెట్టింపు అయింది. గత సంక్రాంతి మొత్తం వెంకటేష్ గురించిన చర్చే సాగింది.ఇప్పుడు ఈ సంక్రాంతికి కూడా వెంకీ అభిమానులకు మరో ప్రత్యేక ట్రీట్ సిద్ధమవుతోంది. మెగాస్టార్ చిరంజీవి కథానాయకుడిగా నటిస్తున్న 'మన శంకరవరప్రసాద్ గారు' చిత్రంలో వెంకటేష్ కీలక పాత్రలో కనిపించనున్నారు. తొలుత గెస్ట్ రోల్‌గా అనుకున్న ఈ పాత్రను చిరంజీవి సూచనతో దర్శకుడు అనీల్ రావిపూడి పూర్తి స్థాయి కీలక పాత్రగా మలిచారు. దాదాపు 20 నిమిషాల నిడివితో డిజైన్ చేసిన ఈ పాత్ర సినిమాలో ప్రధాన ఆకర్షణగా నిలవనుందని సమాచారం. చిరంజీవి%-%వెంకటేష్ కాంబినేషన్‌లో ఒక ప్రత్యేకమైన సాంగ్ కూడా ఉండనుంది. కడుపుబ్బా నవ్వించే కామెడీ ట్రాక్‌తో పాటు మాస్ మసాలా సాంగ్‌లో ఇద్దరూ కలిసి స్టెప్పులు వేయనుండటంతో అభిమానుల్లో అంచనాలు పెరిగాయి. ఈ విధంగా వరుసగా రెండు సంక్రాంతుల్లో వెంకటేష్ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్నారు. ఇదిలా ఉండగా, వెంకటేష్ కొత్త సినిమా త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో ఇప్పటికే ప్రారంభమైంది. 'ఆదర్శకుటుంబం హౌస్ నెంబర్ 47' అనే టైటిల్‌తో తెరకెక్కుతున్న ఈ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌పై భారీ అంచనాలు ఉన్నాయి. తొలిసారి వెంకటేష్‌తో త్రివిక్రమ్ పని చేయడం, అలాగే 'మల్లీశ్వరి' వంటి చిత్రానికి రచయితగా ఉన్న త్రివిక్రమ్ హస్తం ఇందులో ఉండటం ఈ ప్రాజెక్ట్‌కు మరింత క్రేజ్ తీసుకొచ్చాయి. ఈ సినిమా 2026 ద్వితీయార్థంలో ప్రేక్షకుల ముందుకు రానుంది. మరోవైపు, సూపర్ హిట్ సస్పెన్స్ క్రైమ్ థ్రిల్లర్ 'దృశ్యం' ఫ్రాంచైజీ నుంచి పార్ట్ 3కు కూడా రంగం సిద్ధమవుతోంది. మలయాళంలో దర్శకుడు జీతూ జోసెఫ్ ఇప్పటికే 'దృశ్యం 3' షూటింగ్ పూర్తి చేయగా, బాలీవుడ్ వెర్షన్ కూడా త్వరలోనే ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో టాలీవుడ్ 'దృశ్యం 3'పై ఆసక్తి పెరుగుతోంది. మలయాళ వెర్షన్ నుంచి జీతూ జోసెఫ్ రిలీవ్ అయిన తర్వాత తెలుగు వెర్షన్‌పై కొత్త అప్‌డేట్ కొత్త ఏడాదిలో వచ్చే అవకాశం ఉందని సమాచారం.ఇప్పటికే 'దృశ్యం' సిరీస్‌లో వచ్చిన రెండు భాగాలు భారీ విజయం సాధించాయి. ముఖ్యంగా సస్పెన్స్ క్రైమ్ థ్రిల్లర్ జానర్‌కు తెలుగు ప్రేక్షకులు బ్రహ్మరథం పట్టారు. రెండో భాగం కోవిడ్ కారణంగా థియేటర్లకు రాకపోయినా, ఓటీటీలో మంచి టాక్ సొంతం చేసుకుంది. ఈ క్రమంలో వెంకటేష్ నుంచి రాబోయే సినిమాలు ఆయన కెరీర్‌ను మరింత ఎత్తుకు తీసుకెళ్లనున్నాయనే అంచనాలు బలంగా ఉన్నాయి.

## నాగార్జున వాయిస్ ఓవర్.. 'ఇట్లు అర్జున' టీజర్ రిలీజ్



అనీశ్, అనస్వర రాజన్ జంటగా నటిస్తోన్న చిత్రం ఇట్లు అర్జున. ఈ మూవీతో అనీశ్ హీరోగా ఎంట్రీ ఇస్తున్నారు. ఈ సినిమాకు మహేష్ ఉప్పాల దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రాన్ని వాట్ నెక్స్ట్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌లో మొదటి సినిమాగా దర్శకుడు వెంకీ కుడుముల నిర్మిస్తున్నారు. తాజాగా ఈ మూవీ టీజర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. అయితే ఈ టీజర్‌ను టాలీవుడ్ కింగ్ నాగార్జున వాయిస్ ఓవర్‌తో రూపొందించారు. నాగార్జున చేతుల మీదుగా రిలీజైన టీజర్ అభిమానులను ఆకట్టుకుంటోంది. టీజర్ చూస్తే భావోద్వేగాలతో కూడిన ప్రేమకథగా తెరకెక్కిస్తున్నట్లు తెలుస్తోంది. కాగా.. ఈ చిత్రానికి తమన్ సంగీతమందిస్తున్నారు.

## రోషన్ కనకాల మౌగ్లీ.. తొలి రోజే ఎన్ని కోట్లు వచ్చాయంటే?




రోషన్ కనకాల, సాక్షి మడోల్కర్ జంటగా వచ్చిన తాజా చిత్రం మోగ్లీ 2025. సందీప్ రాజ్ డైరెక్షన్‌లో వచ్చిన డిసెంబర్ 13న ప్రేక్షకుల ముందుకొచ్చింది. తొలి రోజే నుంచే ఈ మూవీ పాజిటివ్ టాక్ తెచ్చుకుంటోంది. ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌లో టీజీ విశ్వప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మించారు. తొలి రోజే మౌగ్లీ కలెక్షన్ల పరంగా అదరగొట్టేసింది. ప్రపంచవ్యాప్తంగా మొదటి రోజే రూ.1.22 కోట్లకు పైగా వసూళ్లు సాధించింది. ఈ విషయాన్ని మూవీ నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ వెల్లడించింది. ప్రీమియర్స్‌తో కలిసి ఈ మొత్తం కలెక్షన్స్ సాధించిందని తెలిపింది. వైల్డ్ బ్లాక్‌బస్టర్ అంటూ పోస్టర్‌ను షేర్ చేసింది. అయితే మౌగ్లీ ముందు అనుకున్న ప్రకారం ఈనెల 12నే థియేటర్లలో రిలీజ్ కావాల్సి ఉంది. కానీ ఊహించని విధంగా బాలయ్య నటించిన అఖండ-2 బాక్సాఫీస్ బరిలో నిలిచింది. దీంతో ఒక్క రోజు ఆలస్యంగా మోగ్లీ ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఈనెల 13న థియేటర్లలో రిలీజైంది. కాగా.. ఈ చిత్రంలో బండి సరోజ్ కుమార్, హర్ష చెముడు కీలక పాత్రలు పోషించారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com